తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# పనితీరు మెరుగు పరుచుకోవాలి

**- ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు సమీక్ష**



వెంకటగిరి, మార్చి 18 ప్రభాతవార్త: అందరూ పని తీరు మెరుగుపరచుకోవాలని ఎమ్మెల్యేలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు సూచించారు.రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ప్రాధాన్యతనిస్తూ, నియోజకవర్గాల అభివృద్ధి కోసం రూ. 40 కోట్ల నుంచి రూ. 45 కోట్ల వరకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన పట్ల ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వ్యక్తం చేశారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ కీలక సమీక్షా సమావేశంలో తిరుపతి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. నియోజకవర్గాల్లో మోలిక సదుపాయాలు, రోడ్లు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నిధులను వెచ్చించినట్లు సీఎం ప్రకటించారు. ఎమ్మెల్యేల పనితీరు మరింత మెరుగుపడాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్‌రెడ్డి, పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ, గాలి భాను ప్రకాష్, పులివర్తి నాని మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మన నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి అందిస్తున్న ఈ సహకారం పట్ల ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

సర్వశుభకారిణి... శ్రీ పరాభవనామ సంవత్సరం 2026 ఉగాది పర్వదినం కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతూ తెలుగు వారికి ఎన్నో ఆశలు, ఎన్నో ఆశయాలు తీసుకురావాలి.
తిరుపతి జిల్లా ప్రజలకు, బీజేపీ జిల్లా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, రాయలసీమ రంగస్థలం కళాకారులకు


పరాభవ నామ ఉగాది
శుభాకాంక్షలు...
ఆరు రుచుల ఉగదా పచ్చడి, జీవితం ఆరు రుచుల సమ్మేళనం
గుండాల గోపీనాథ్‌రెడ్డి
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాయలసీమ రంగస్థలం చైర్మన్
ఏ.మస్తాన్
ఏ1 క్యాటరింగ్
బిజెపి నాయకుడు
తిరుపతి
దొడ్డరెడ్డి శంకర్‌రెడ్డి
మాజీ కౌన్సిలర్
తిరుపతి

## సమస్యలను అధిగమించి...

# విజయాలు సాధించే శక్తి వున్నవారే దివ్యాంగులు

**- ఇన్‌ఛార్జీ కలెక్టర్ ఎ.రాజేంద్రన్**



దివ్యాంగ శక్తి కార్యక్రమంను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఇన్‌ఛార్జీ కలెక్టర్

చిత్తూరు, మార్చి 18 ప్రభాతవార్త: దివ్యాంగులు అంటే సమస్యలను అధిగమించి విజయాలు సాధించే శక్తి వున్నవారని ఇన్‌ఛార్జీ కలెక్టర్ ఎ.రాజేంద్రన్ పేర్కొన్నారు. చిత్తూరు ఎపిఎస్‌ఆర్టీసీ బస్టాంగ్ ప్రాంగణంలో బుధవారం 'దివ్యాంగ శక్తి'(దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం) ప్రారంభించే కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ కలెక్టర్ ఎ.రాజేంద్రన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జీ కలెక్టర్ ఎ.రాజేంద్రన్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో దివ్యాంగ శక్తి కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ పథకం ద్వారా 33,848 మంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగనుందన్నారు. స్త్రీశక్తి లాగే పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ ఐదు రకాల బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం వుంటుందన్నారు. 40 శాతం అంత కంటే ఎక్కువ అంగవైకల్యం వున్న వారు దివ్యాంగ శక్తి పథకానికి అర్హులన్నారు. వీరందరు ఇప్పటి వరకు 50 శాతం చార్జీతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేవారన్నారు. వీరికి ఇకపై ఆర్టీసీ బస్సుల్లో జీరోఫైర్ టిక్కెట్ ఇస్తారన్నారు. అలాగే దివ్యాంగ శక్తి పథకం వర్తించని నాన్ స్టాప్, ఇంటర్ స్టేట్, అల్ట్రా డిలెక్స్, సప్తగిరి బస్సుల్లో ఇప్పుడున్న తరహాలలోనే దివ్యాంగులు 50 శాతం రాయితీతో ప్రయాణించవచ్చునన్నారు. చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత మాట్లాడుతూ దివ్యాంగులు ఎలాంటి ఖర్చు లేకుండా ఐదు రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునన్నారు. సిఎం చంద్రబాబునాయుడు దివ్యాంగుల సంక్షేమం కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. దివ్యాంగులను భవిష్యత్తులో ఆదుకొనేలా మరిన్ని సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధంగా వుందన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగంరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ సంక్షేమ పథకమైనా నిరుపేదల సంక్షేమం కోసమే అన్నారు. అత్యధిక సమస్యలు ఎదుర్కొంటున్న దివ్యాంగులకు అండగా సిఎం నారా చంద్రబాబునాయుడు నిలబడి వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు 53 కోట్ల ప్రయాణాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రూపశ్రీ, డిఆర్‌డిఎ పిడి శ్రీదేవి, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ ప్రసాద్, జిల్లా తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్ చౌదరి, 'దేశం' ప్రధాన కార్యదర్శి ఝాన్సీ వెంకటేశ్వర, ఎఎంసి ఛైర్మన్ మురళీ, దివ్యాంగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్టిబాబు, పిడబ్ల్యుడి జిల్లా జనరల్ సెక్రటరీ, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హంస వాహనంపై కోదండరాముడు



తిరుపతి, మార్చి 18ప్రభాతవార్త: కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు బుధవారం రాత్రి 7 గంటల నుండి హంస వాహనంపై రామచంద్రమూర్తి భక్తులకు అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆత్మానాత్మ వివేకం కలవానికి భగవదనుగ్రహం సంపూర్ణంగా కలుగుతుంది. హంస వాహనంలోని పరమార్థం ఇదే. హంసలో పాలను, నీళ్లను వేరుచేసే సామర్థం ఉంది. భక్తులలో అహంభావం తొలగించి దాసోహం అనే భావం కలిగించడానికే పరమహంస రూపానికి ప్రతీక అయిన హంసవాహనాన్ని స్వామివారు అధిరోహిస్తారు. వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, డిప్యూటీ ఈఓ నాగరత్న, టెంపుల్ ఇన్స్పెక్టం సురేష్, భక్తులు పాల్గొన్నారు.

**-ఉదయం చిన్నశేష వాహనంపై :**

వార్షిక బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు బుధవారం ఉదయం 8 గంటలకు చిన్నశేష వాహనంపై కోదండరాముడు విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. కుండలినీశక్తి సాధారణంగా సర్పరూపంలో ఉంటుంది. భగవంతునిలో ఐక్యం కావడానికి అవసరమైన కుండలినీ శక్తి జాగృతాన్ని ప్రబోధించేదే చిన్నశేష వాహనం.










# శ్రీకాళహస్తి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించండి

**సిఎంకు ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి విన్నపం**

శ్రీకాళహస్తి,మార్చి 18 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులిచ్చి ఆదుకోవాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరినట్లు తెలిసింది. మంగళవారం రాత్రి జరిగిన సమావేశంలో తిరుపతిజిల్లా ఎంఎల్‌ఏలతో పాటు సుదీర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రిని శ్రీకాళహస్తి పట్టణంలోని పలు పథకాలను వివరించారు. ముఖ్యంగా మున్సిపాలిటిలో ప్రజలు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పట్టారు. ఒక శ్రీకాళహస్తి పట్టణంలోనే సుమారు 20వేల పై చిలుకు మెజారిటి వచ్చిందని అయితే ఇక్కడ అభివృద్ధి పనులకు నిధులు ఆటంకంగా ఉందన్నారు. భూగర్భ డ్రైనేజ్ ఏర్పాటు చేయాల్సి ఉందని అంతేకాక శివారు ప్రాంతాల్లో రాజీవ్‌నగర్,కైలాసగిరి కాలనీ, అలాగే 'టిడ్కో' ఇళ్ళు' ఇతర కాలనీలు వెలసాయన్నారు.కానీ పట్టణ వైశాల్యం పెరిగింది కానీ నిధుల మార్గం లేదన్నారు. కాబట్టి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని సిఎంను అభ్యర్థించారు. ఇక శ్రీకాళహస్తిలో రెండు నియోజకవర్గాలకు కేంద్రంగా ఏరియా ఆసుపత్రి ఉందని ఇక్కడ నిధుల కొరత శాపంగా ఉందన్నారు.ఈ ఆసుపత్రిని దేవస్థానంకు అనుబంధం చేయాలని సిఎంను కోరారు. కాగా నియోజకవర్గంలో పరిశ్రమలు వస్తున్నాయని కానీ స్థానికులకు ఉద్యోగవకాశాల్లేవని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.అలాగే పరిశ్రమలు గ్రామాల అభివృద్ధికి కేటాయించే నిధులు ఎక్కడ వెచ్చిస్తున్నారో తెలియటం లేదని సిఎం దృష్టికి తెచ్చారు.ఇక శ్రీకాళహస్తీశ్వరాలయం అభివృద్ధికి నాన్నగారు ఉన్నపుడు మాస్టర్ ప్లాన్‌కు నిధులు మంజూరు చేస్తానని తమరు హామీ ఇచ్చారని, ఈ మేరకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.ఇప్పటికే దేవాదాయశాఖ నిధులు సుమారు రూ.వంద కోట్లు వెచ్చించినట్లు సిఎంకు వివరించారు. కాబట్టి శ్రీకాళహస్తి నియోజకవర్గంతో పాటు, దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇచ్చి ఆదుకోవాలన్నారు.







# 20,21 వ తేదీలలో తిరుమలకు సీఎం చంద్రబాబు

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో చిన్నపాటిలోపాలకు తావివ్వరాదు: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**



తిరుపతి కలెక్టరేట్, మార్చి 18 ప్రభాతవార్త : ఈ నెల 20,21 వ తేదీలలో రెండు రోజుల పర్యటన నిమిత్తం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబం సమేతంగా తిరుపతి, తిరుమలకు రావడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్. పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం తిరుమల శ్రీ పద్మావతి అతిధి గృహం నందు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు,టిటిడి సివిఅండ్ ఎస్ఓ మురళి కృష్ణ తో కలసి ముందస్తు భద్రత లైజన్ ఏర్పాట్లును జిల్లా కలెక్టర్ డా, ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి పర్యటించు ప్రాంతాలను, ఎస్పీ సుబ్బరాయుడు, సివిఅండ్ ఎస్ఓ.మురళి కృష్ణ సంబంధిత అధికారులతో కలిసి గొల్లమండపం, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం తిరుమల తిరుపతి దేవస్థానము వారు నూతనంగా నిర్మించిన నీరు మరియు ఆహార విశ్లేషణ ప్రయోగశాల స్టేట్ ఫుడ్ లాబొరేటరీలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు, ఏఎస్పీలు తిరుపతి, ఆర్డీవో రామ్మోహన్, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, ఫుడ్ సేఫ్టీ అధికారులు, సంబంధిత అధికారులు,తహశీల్దార్ సురేష్ బాబు లు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

**దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం**



తిరుపతి విద్య, మార్చి 18 ప్రభాతవార్త: తిరుపతి లోని అలిపిరి డిపోలో దివ్యాంగ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రారంభించారు. ఈ పథకం ద్వారా దివ్యాంగులకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.40 శాతం వైకల్యం కలిగి సదరం సర్టిఫికెట్ ఉన్న వారందరూ ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. పూర్తిగా చూపు లేని వారు, 40 శాతం మేధో వైకల్యం ఉన్నవారికి సహాయకులతో పాటు ప్రయాణంలో 50 శాతం రాయితీ కూడా కల్పిస్తున్నట్లు వివరించారు.తిరుపతి జిల్లాలోని 10 డిపోల నుంచి రోజుకు 794 బస్సులు నడుస్తుండగా, వాటిలో 307 బస్సుల్లో పూర్తిగా ఉచిత ప్రయాణం, 321 బస్సుల్లో 50 శాతం రాయితీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 628 బస్సుల్లో దివ్యాంగులకు ప్రయాణ సౌకర్యం లభిస్తోందని చెప్పారు.ఈ పథకం ద్వారా రోజుకు సుమారు రూ.3.5 లక్షల మేర లబ్ధి దివ్యాంగులకు చేకూరుతుందని, సంవత్సరానికి రూ.12.78 కోట్లు వరకు ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. దివ్యాంగుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే కాకుండా, వారిని సమాజంలో భాగస్వామ్యం చేయడంలో ఈ పథకం దోహదపడుతుందని పేర్కొన్నారు.అర్హులైన దివ్యాంగులు సదరం సర్టిఫికెట్లు పొందించి ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.












## ఆధునిక వ్యవసాయంపై రైతులు మక్కువ చూపాలి



**కుప్పం, మార్చి 18 ప్రభాతవార్త** రైతులు మారుతున్న కాలానుగుణంగా ఆధునిక వ్యవసాయ విధానాలపై మక్కువ చూపాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గుట్టపల్లి పశువైద్య శాల వద్ద రైతులకు రాయితీతో మంజూరైన చాప్ కట్టర్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్ర మాలు అమలు చేస్తున్నారన్నారు. రైతులకు ఖర్చు తగ్గించి ఆదాయం పెంచాలనేది లక్ష్యమన్నారు. రైతు లకు అవసరమైన యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, పరికరాలను రాయితీతో అందించడం జరుగు తోందన్నారు. రైతుల పంటలకు మార్కెటింగ్ వసతి సైతం కల్పించి గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి పిసి సాంబశివం, కడ సభ్యుడు రామచంద్ర, కార్పోరేషన్ డైరెక్టర్ మణి, కనీస వేతనాల బోర్డు సభ్యుడు శరవణ, మాజీ ఎంపిపి డాక్టర్ వెంకటేష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేంద్రశేఖర్, పశువైద్యాధి కారి రవిశంకర్, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజ్,ఐటిడిపి అధ్యక్షుడు గుణశేఖర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ హైదర్ వలీ, సర ్పంచ్ సంతోష్, నేతలు వెంకటాచలం గౌడు,అశోక్, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

## స్వర్ణగ్రామాల సాధనకు కృషి చేయాలి



– ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

**శాంతిపురం, మార్చి 18 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు స్వర్ణగ్రామాల సాధనకు ప్రజలు సహకరించి కృషి చేయాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. బుధవారం శాంతిపురంలో ప్రభుత్వం తరపున స్వచ్ఛరథాన్ని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు తదితరులు ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకే ప్రతి పంచాయతీకి సిఎం చంద్రబాబునాయుడు చెత్త సేకరణకు ఇ –ఆటోలు పంపిణీ చేశారన్నారు. ప్రజలు కూడా తడి,పొడి, హానికర చెత్తలను వేరుచేసి పంచాయతీ కార్మికులకు అందించాలని సూచించారు. స్వచ్ఛరథం ద్వారా ప్రజలనుంచి సేకరించిన చెత్తకు విలువ కట్టి అందుకు తగిన విధంగా నిత్యావసర సరుకులు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ విజయలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారా ం, ఎంపిడిఓ పిఆర్‌కుమార్, ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, కడ సభ్యురాలు సుగుణమ్మ, రామకుప్పం అధ్యక్షుడు వెంకటరమణ, స్థానిక నేతలు పాల్గొన్నారు. అనంతరం దివ్యాంగ శక్తి పథకంలో భాగంగా శాంతిపురం వరకు వచ్చిన దివ్యాంగులకు మండల కేంద్రంలో భోజన వసతి కల్పించారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రారంభం



**పలమనేరు, మార్చి 17, ప్రభాతవార్త:** దివ్యాంగులకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రారంభమైంది. బుధవారం ఆర్డీఓ భవాని పలమనేరు ఆర్టీసీ డిపోలో ఈ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటికే ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని అలాగే ఉచిత బస్సులు ఇక నుండి దివ్యాంగులకు కూడా వర్తిస్తాయని తెలిపారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, అల్ట్రా డీలక్స్‌తో పాటు సిటి సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఆర్టీసీ డిపో మేనేజర్ ఆల్తాఫ్ మాట్లాడుతూ గతంలో దివ్యాంగులకు ఆర్టీసీలో 50 శాతం రాయితీ ఉండేదని ఇక నుండి పూర్తిగా ఉచితమని తెలిపారు. 40 నుండి 60 శాతం వికలాం గత్వం ఉన్న వారు ఇందుకు అర్హులన్నారు. మున్సిపల్ కమీషనర్ ఎంవి రమణారెడ్డి, సూపర్‌బజార్ అధ్యక్షుడు ఆర్‌వి బాలాజీ, తెలుగుదేశం నాయకులు గిరి, నాగరాజు, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## 24 మసీదుల్లో ఇఫ్తార్ విందు



**పలమనేరు, మార్చి 18, ప్రభాతవార్త:** రంజాన్ పండుగ సమీపించడంతో ముస్లిం సోదరులకు ఇష్టమైన ఇఫ్తార్ విందులు ఊపందుకున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఇవ్వగా తాజాగా ప్రముఖ సంఘసేవకుడు దాత జీలూభాయ్ బుధవారం ఏకంగా 24 మసీదుల పరిధిలో ఇఫ్తార్ విందు ఇచ్చారు. పలమనేరు పట్టణంలోని పెద్ద మసీదులతో పాటు గంటావూరు, రూరల్ మండలంలోని అన్ని మసీదులకు ఇఫ్తార్ విందు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఏటా అన్ని మసీదులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఒక్కో మసీదుకు కనీసం రూ.50 వేల వంతున ఖర్చు అవుతున్నా ఖర్చుకు వెనుకాడడంలేదని తనకు దేవుడు ఇచ్చిన దాన్ని అందరికీ ఈ విధంగా పంచుతున్నానని తెలిపారు. అల్లా దయవల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని హిందూ ముస్లిం సోదరులు అందరూ కలిసి మెలసి సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

## ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్

యాదమరి, మార్చి 18 ప్రభాతవార్త:

యాదమరి మసీదులో యువ తెలుగుదేశం నేత, తెలుగుదేశం పార్టీ మద్దతులో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్దమవుతున్న సతీష్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా రంజాన్ ఉపవాసాలు వున్న ముస్లీం సోదరులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొని ఇఫ్తార్ విందును ఆరగించారు. అనంతరం తెలుగుదేశం యువనేత సతీష్ ముస్లీంలకు ఏర్పాటు చేసిన రంజాన్ కానుకను ఎమ్మెల్యే మురళీమోహన్ ముస్లీంలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొరార్జీ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీ, యాదమరి తెలుగుదేశం నాయకులు రవీంద్రమొదలి, నాగరాజు, సింగిల్‌విండో ఛైర్‌పర్సన్ చిత్ర, తెలుగుదేశం నాయకుడు సతీష్, మసీదు ముత్తవల్లీ షఫీఉల్లా, మసీదు పెద్దలు ఖలీల్‌ఉల్లా, షాజహాన్ తదితరులు హాజరయ్యారు.

## రైతుల సమక్షంలోనే భూముల రీ-సర్వే చేపట్టాలి

– డిప్యూటీ డైరక్టర్ జయరాజ్



**పెద్దపంజాణి మార్చి 18 ప్రభాతవార్త :** గ్రామల్లో రైతుల సమక్షంలోనే భూ ముల రీ-సర్వే చేపట్టాలని జిల్లా సర్వే, భూరికార్డుల డిప్యూటీ డైరక్టర్ జయరాజ్ ఆదేశించారు. బుధవారం మండలంలోని గంకొండ రెవిన్యూ గ్రామంలో జరుగుతున్న భూసర్వే కార్యక్రమాన్ని ఆయన తనిఖీచేశారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో రీ-సర్వే చేసేసమయాల్లో ఏ రైతుభూమి అయితే సర్వేచేస్తారో ఆ రైతుకు రీ-సర్వే విషయంగా ముందస్తు నోటీసులు అందించి విష యాన్ని తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా రీ-సర్వే విధానాన్ని పరిశీలించి ఆయన పలుసూచనలు చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన కాలవ్యవదిలోపల రీ-సర్వే కార్యక్రమాన్ని గ్రామల్లో పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రామూర్తి, డిప్యూటి ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, ఆర్‌ఎస్‌డిటి యోగేష్, మండల సర్వేయర్ రామాంజులు, విఆర్‌ఓలు, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో హరి జవహర్

శ్రీకాళహస్తి, మార్చి 18 ప్రభాతవార్త :శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం జమ్ము–కాశ్మీర్ హైకోర్టు జడ్జి జస్టిస్ సంజయ్ హరిజవహర్ కుటుంబసమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఆలయ ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఎపిఆర్‌ఓ రవిలు వేదపండితులచే స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం తరువాత వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఎపిఆర్ శ్రీనివాసులు, టెంపుల్

## ఒకే రోజు రెండు హామిలు అమలు చేసిన ప్రభుత్వం

– ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్



**చిత్తూరురూరల్, మార్చి 18 ప్రభాతవార్త:** చంద్రబాబునాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ఒకే రోజు రెండు హామిలను అమలు చేసి మాట నిలబెట్టుకుందని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇమామ్, మౌజమల్‌లకు గౌరవవేతనం నిధులు రూ. 45కోట్లు, అమరావతిలో కొత్తగా హజ్‌హౌస్ నిర్మాణం చేపట్టడానికి కడపలో హజ్ హౌస్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకొన్నట్లు పేర్కొన్నారు. అలాగే దివ్యాంగులకు ఇచ్చిన హామి మేరకు మూడు నెలల్లోనే రాష్ట్రంలోని దివ్యాంగులకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి ఆత్మగౌరవానికి తెలుగుదేశం పార్టీ అధిక ప్రాధాన్యత ఇస్తుందని గుర్తు చేసారు.

## సైబర్ సెక్యూరిటీపై విద్యార్థినులకు అవగాహన

**చిత్తూరురూరల్, మార్చి 18 ప్రభాతవార్త:** విద్యార్థులు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఎక్కువగా



ఉపయోగిస్తున్నందున సైబర్ సెక్యూరిటీపై అవగాహన ఎంతో అవసరమని సోషల్ మీడియా, క్రైం సిఐ లక్ష్మీనారాయణ, ఉమామహేశ్వరరావులు పేర్కొన్నారు. బుధవారం శ్రీమతి ఎన్‌పి సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ మనోహర్ అధ్యక్షతన ప్రజా ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో డిపాజిటర్స్ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ కార్యక్రమంను ఏర్పాటుచేసారు. బ్యాంకుల పేరుతో వచ్చే ఫోన్‌కాల్స్ పట్ల ఎలా అప్రమత్తంగా వుండాలో వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే వాటిని విద్యార్థినులకు విపులంగా వివరించారు. అలాగే గవర్నమెంట్ నుంచి వచ్చినటువంటి వివిధ రకాలైన స్కీమ్‌లు, బ్యాంక్ ఖాతా ఉపయోగాల వాడుక గురించి ప్రిన్సిపాల్ మనోహర్ వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత కోటక్‌బ్యాంక్ మేనేజర్ చక్రపాణి, రిసోర్స్‌పర్సన్ ఎస్ రామారావు, కళాశాల అధ్యాపకులు, ప్రజాప్రగతి ట్రస్ట్ సభ్యులు దేవేంద్ర, చెంచురామిరెడ్డి, కళాజాత బృందం పాల్గొన్నారు.

## కుప్పంలో ఏడాదికల్లా ఆధునాతన బస్‌స్టేషన్ : కడ పి.డి

**కుప్పం, మార్చి 18 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఏడాది కల్లా ఆధునాతన



బస్‌స్టేషన్‌ను నిర్మించడం జరుగుతుందని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో వద్ద దివ్యాంగ శక్తి పథకం ప్రారంభం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాటా ్లడారు. జూన్, జూలై కల్లా బస్‌స్టేషన్ నిర్మాణ పనులు మొదలుపెడతామన్నారు. బస్‌స్టేషన్ నిర్మాణం కోసం సింగపూర్‌కు చెందిన సంస్థ మాస్టర్ ప్లాన్ అందించిందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్‌స్టేషన్ నిర్మించడం జరుగుతుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కుప్పానికి భారీ పరిశ్రమలు వస్తున్నాయని తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ఆర్డీఓ విజయలక్ష్మి, డిఎస్పీ పార్థసారథి, తహశీల్దార్ చిట్టిబాబు, డిఎం టికె స్వామి, నేతలు పాల్గొన్నారు.

## కెడిసిలో ముందస్తు ఉగాది సంబరాలు



**కుప్పం, మార్చి 18 ప్రభాతవార్త** కుప్పం డిగ్రీ కాలేజ్‌లో ముందస్తు ఉగాది సంబరాలను ఘనంగా నిర్వ హించారు. ఈసంబరాలకు బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ డాక్టర్ బిసి నాగరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలేజ్ వైస్‌ఛైర్మన్ సాగర్ రాజ్ మాట్లాడుతూ దేశ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులు గౌరవించి పాటించాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలతో అలరించారు. పంచాంగ శ్రవణంను వేదపండితులు నిర్వహించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు సహపంక్తి భోజనాలు చేశారు. వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై కూలిన చెట్టు.. తప్పిన ప్రమాదం



**కుప్పం, మార్చి 18 ప్రభాతవార్త** కుప్పం పట్టణ ప్రధాన రహదారి నేతాజీ రోడ్‌లో పార్కు దుకాణాల ఎదుట ఉన్న ఓ చెట్టు అకస్మాత్తుగా నేలకూలింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. దీంతో ప్రమాదం త ప్పింది. ఒక్కసారిగా చెట్టు నేల వాలి నట్లు అక్కడున్న ప్రజలు తెలిపారు. అనంతరం అధికారులు కూలిన చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.

## టెన్త్ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ : డిఎస్పీ



**కుప్పం, మార్చి 18 ప్రభాతవార్త** పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కుప్పం డిఎస్పీ పార్థసారథి పేర్కొన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును పరిశీలించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఎక్కడా జిరాక్స్ దుకాణాలుఉండకుండామూసి వేయించడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు చేపట్టామన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్ల పనులు వేగవంతం చేయాలి

-ఎపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ అయూబ్ ఖాన్



**కుప్పం, మార్చి 18 ప్రభాతవార్త** కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంఘ ం (రెస్కో) పరిధిలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎపిఎస్‌పిడిసిఎల్ డైరెక్టర్ అయూబ్ ఖాన్ సూచించారు. బుధవారం రెస్కో కేంద్ర కార్యాలయంలో రెస్కోఛైర్మన్ ప్రతాప్‌కుమార్, రెస్కో ఎండి సోమశేఖర్, అధికారులతో ఆర్‌డిఎస్‌పై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత, భద్రత ప్రమాణాలు తప్పక పాటించాలని సూచించారు. అలాగే సమయ పాలనపై దృష్టి సారించాలన్నారు. ఫీడర్ లెవెల్ సోలార్ ప్రాంతంవేపూరును సందరి ్శంచి అక్కడి ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం వాలూరు వద్ద నిర్మాణంలో ఉన్న 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో రెస్కో డిఇలు, ఎడిలు పాల్గొన్నారు.

## వైభవంగా వెంకటేశ్వరుని కల్యాణం



**పలమనేరు, మార్చి 18, ప్రభాతవార్త:** పలమనేరు రూరల్ మండలం కూర్మాయి పంచాయతీ ముడి వారి పల్లెలో శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వ రస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. బుధవారం ఆలయ ఆవరణలో కన్నుల పండు వగా జరిగిన ఈ ఉత్సవానికి చుట్టుపక్కల గ్రామా ల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజర య్యారు. మహిళలు స్వామి వారికి అమ్మవారికి పట్టువస్త్రాలు, పసుపు కుంకుమలు పూలు సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. వేదపండితుల మంత్రోచ్చారణలతో బ్యాండు వాయిద్యాలు, గోవిందా గోవిందా అంటూ భక్తుల నినాదాలతోఅమ్మవార్లకుమాంగళ్యధారణచేశారు. మద్యాహ్నంతీర్థప్రసాదాలతోపాటు అన్నదానం నిర్వహించారు.

## సంక్షేమంలో మరింత చేరువగా కూటమి ప్రభుత్వం

ఎమ్మెల్యే థామస్

**గంగాధర నెల్లూరు, మార్చి 18 ప్రభాతవార్త:** సంక్షేమం అమలులో ప్రజలకు మరింత చేరువగా కూటమి



ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ అన్నారు. బుధవారం గంగాధర నెల్లూరులో దివ్యాంగ శక్తి పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్‌లో భాగంగా వున్న సంక్షేమ పథకాలను అధికారంలో కొచ్చిన కొన్ని రోజులకే అమలు అమలుచేయడమే కాక దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు మరెన్నో పథకాలను తయ నాయకుడు చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టి ప్రజలకు మరింత చేరువవుతున్నారని, ఈ పథకాలతో పేద బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు లబ్ది పొందుతున్నారని అన్నారు. అనంతరం వేల్కూరు పంచాయతీ పిబి అగ్రహారం ఎంపియుపి పాఠశాల మద్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులను పాటు ప్రభుత్వ భోజనాన్ని రుచి చూశారు అనంతరం మెనూలో పిల్లల అందించే కోడి గుడ్డు పరిమాణం చాలా చిన్నదిగా వుండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తప్పవని మండల విద్యాశాఖ అధికారి అంజనేయులు శెట్టిని హెచ్చరించారు. రైతన్న మీకోసం పథకంలో భాగంగా కొట్రకోణ పంచాయతీ కె లక్ష్మీరెడ్డి పల్లెలో నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కరపత్రాల పంపిణీ ఇంటింటి ప్రచారంలో ఈయన ముఖ్య అతిదిగా హాజరై రాష్ట్ర అభివృద్ధి కోసం తమ నాయకుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని వారి బాటలో మేము మా నాయకులు పయనిస్తూ ఎప్పటికప్పడు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కృషి చూస్తున్నామన్నారు. కుటుంబ ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రైతులకు గిట్టుబాటు ధర పెట్టుబడి సాయం సబ్సిడిపై మామిడికి కవర్లు ఎరువులు మరెన్నో అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు ఆర్టీసి పిఓ షాజహాన్ ఎంపిడిఓ మనోహర్ గౌడ్ నాయకులు కృష్ణమ యాయుడు స్వామిదాస్ శ్రీధర్ యాదవ్ మోహన్ నాయుడు చల్ల గుండ్ల దీపక్ చౌదరి గారంపల్లి ప్రసాద్ నాయుడు చెర్లోపల్లి బాబు జ్యోతియాదవ్ మునిరాజులు యాదవ్ హరీష్ యాదవ్ శాంత కుమార్ జీవ గోపి రాజేష్ కృష్ణయ్య ప్రకాష్ లతో పాటు పలువురు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ

**రామకుప్పం, మార్చి 18 ప్రభాతవార్త** ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పర్వదినాన ఘనంగా పండగ



జరుపుకోవాలని సీఎం చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. బుధవారం టిడిపి పార్టీ కార్యాలయంలో నిత్యవసర వస్తువులను ముస్లిం నిరుపేదలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలకు తమ వంతు సహాయంగా చక్కెర, నూనె, గోధుమపిండి, పప్పు తదితర నిత్యవసర వస్తువులను అందించడం సంతృప్తి నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, నేతలు రామకృష్ణప్ప, గంట్ల రెడ్డి, రామలింగారెడ్డి, సలాం సాబ్, అనీఫ్ సబ్, అక్బర్ సాబ్, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## నానియాలలో ఒంటరి ఏనుగు హల్ చల్

**రామకుప్పం, మార్చి 18 ప్రభాతవార్త** మండల పరిధిలోని ననియాల అటవీ సమీప ప్రాంతంలో ఒంటరి ఏనుగు హల్ చల్ చేసింది. మంగళవారం రాత్రి 10 గంటల దాటాక అటవీ ప్రాంతంలో నుంచి రామకృష్ణప్ప కు చెందిన వరి, మురుగప్పకు చెందిన టమోటా పంటను తిన్నంత తిని తొక్కింది. అటవీ సిబ్బంది, స్థానికులు కలిసి టపాకాయలు, బాణాసంచా పేల్చిన ఫలితం లేకపోయింది. అక్కడే తిష్ట వేసుకుని గంటసేపు తర్వాత అటవీ ప్రాంతానికి వెళ్ళింది. రాత్రి సమయం కాగానే ఏదో ఒక గ్రామం వైపు వచ్చి స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. గతంలో చేపట్టిన కందకాలు, సోలార్ కంచెను మరమ్మతులు చేయాలని స్థానిక రైతుల కోరుతున్నారు.

## గ్యాస్ సిలిండర్ కోసం ప్రజల అగచాట్లు

**వి.కోట, మార్చి 18 ప్రభాతవార్త:** వి.కోట మండలం గ్యాస్ లబ్ధిదారులను అనవసరమైన చిన్న



విషయాలకు గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కొన్ని రోజుల ముందు సిలిండర్ నమోదు చేసుకుని ఓటిపి చెబితే సిలిండర్ సరఫరా చేశారు. ప్రస్తుతం ఎందుకు ఇలా చేస్తున్నారని ప్రశ్నిస్తే సమాధానం లేదు. ఫోన్ ఓటిపితో పాటు బుక్కు తెండి. లేదో బాండ్ తీసుకురండి లేదంటే సిలిండర్ ఇవ్వం..! అని గ్యాస్ ఏజెన్సీ వారు అంటున్నారు. వి.కోటలో గ్రామాల్లోకి వెళ్ళని గ్యాస్ సిలిండర్ల సరఫరా వాహనాలు బైరెడ్డిపల్లి మండలంలో గ్రామాల్లోకి వెళుతున్న సిలిండర్ల వాహనాలు మరి వి.కోటలో ఏంటో ఈ వింత పోకడ ప్రజల కు అర్థం కావడం లేదు. ఉదయం నుంచి బారులు తీరిన వినియోగదారులు అసలే ఉగాది, రంజాన్ పండుగలు ఒకేసారి రావడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. నమోదు చేసుకున్న వారికి సిలిండర్లు ఇవ్వడంలో ఏజెన్సీ నిర్లక్ష్యంపై వినియోగదారులు నిలదీస్తున్నారు. ఆందోళన చెందుతున్న గ్యాస్ వినియోగదారులు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి సరళంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసేలా గ్యాస్ ఏజెన్సీని ఆదేశించాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రైతన్నా! మీకోసం...

**పూతలపట్టు, మార్చి 18, ప్రభాతవార్త** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతన్న కోసం సిద్ధంగా ఉందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటూరు మురళి పేర్కొన్నారు. మండల పరిధిలోని పూతల



పట్టు పంచాయతీ అమ్మేపల్లి కొత్తూరు గ్రామంలో బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమం వ్యవసాయ అధికారి మధురవాణి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిత్తూరు పట్టు పరిశ్రమ అధికారి జి. పద్మమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటూరు మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగంలో పెట్టుబడులు పెరిగితే రైతుకు మార్కెట్ కలుగుతుంది దీనివల్ల రైతు కేవలం ఉత్పత్తిదారుడిగా కాకుండా విలువను సృష్టించే భాగస్వామిగా మారే అవకాశం ఏర్పడుతుంది. ఈ నమ్మకంతోనే వ్యవసాయాన్ని కేవలం జీవనాధారంగా కాకుండా లాభదాయకరమైన గౌరవప్రదమైన రంగంగా మార్చాలని మా ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుంది. అన్నారు రైతులు చేయడానికి మా ప్రభుత్వం ఐదు ప్రధాన దిశలో కార్యచరణ అమలు చేస్తుంది ఒకటి నీటి భద్రత, రెండు ఆధారిత పంటలు మూడు అగ్రిటెక్ 4 ఫుడ్ ప్రాసెసింగ్ ఐదు ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు రైతుకు నీరు విత్తనం ఎరువు సాంకేతికత యంత్రాలు రుణం మార్కెట్ ప్రాసెసింగ్ పరిహారం అన్ని ఒక సమగ్ర విధానంలో అందించడమే ఆ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఏఈఓ ప్రసన్న యోగ ప్రియ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 25న ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు వేలం

పలమనేరు, మార్చి 18, ప్రభాతవార్త:

పలమనేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడ్డ వివిధ వాహనాలకు ఈ నెల 25న వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ భాగ్య ఓ ప్రకటనలో తెలిపారు. చిత్తూరు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ క్రిష్ణ కిషోర్‌రెడ్డి ఆదేశాల మేరకు పలమనేరు ఎక్సైజ్ స్టేషన్‌లో ఉదయం 10 గంటలకు ఈ వేలం పాటలు ఉంటాయని నిర్ధేశించిన మేరకు నిబంధనలకు అనుగుణంగా డిపాజిట్ రుసుం చెల్లించి వేలం పాటల్లో పాల్గొనవచ్చని సూచించారు.

# గుణపాడులో వైద్య శిబిరాలు ఏర్పాటు

## - వైద్యాధికారి ఆధ్వర్యంలో పరీక్షలు





చిట్టమూరు, మార్చి 18, ప్రభాతవార్త

చిట్టమూరు మండల పరిధిలోని గుణపాడు దళిత కాలనీలో గత కొన్ని రోజులుగా డెంగ్యూ మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో మంగళవారం ప్రభాతవార్త దినపత్రికలో వార్త కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీంతో గుణపాటి పాలెం వైద్యాధికారి రామాంజనేయులు, డాక్టర్ సౌజన్య, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తదితర సిబ్బంది మంగళ, బుధవారాల్లో గుణపాడు గ్రామంలోని దళిత కాలనీలో వైద్య సహాయక చర్యలు చేపట్టారు. సందర్భంగా దళిత కాలనీలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించిన వైద్య బృందం వారికున్న ఆరోగ్య సమస్యలపై ఆరా తీశారు. మండల పరిషత్ సిబ్బంది ద్వారా పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో క్లోరినేషన్ చర్యలు చేపట్టి దోమల స్వైర విహారానికి కొంతమేర అడ్డుకట్ట వేసే ప్రయత్నం జరిగింది. ఇప్పటికే గ్రామంలోని కొంతమందికి నెల్లూరు, కోట, తిరుపతి వంటి పట్టణాల్లో వైద్య సేవలు పొందుతున్న విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న వైద్యాధికారి వారికి బదులిస్తూ ఇంటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారికి అవసరమైన వైద్య పరీక్షలను తమ సిబ్బంది నిర్వహించి వైద్య సేవలు స్థానికంగానే పొందవచ్చునని దళితులకు తెలియజేశారు.

### ఆరోగ్య కేంద్ర సేవలు ఉపయోగించుకోండి - వైద్యాధికారి రామాంజనేయులు

గుణపాడు గ్రామానికి అతి చేరువులో గుణపాటి పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని, దీని సేవలను ప్రజలు ఎల్లవేళలా ఉపయోగించుకుని లబ్ధి పొందాలని స్థానిక వైద్యాధికారి రామాంజనేయులు, డాక్టర్ సౌజన్యలు గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందుబాటులోనే అన్ని రకాల వైద్య పరీక్షలు ఉన్నప్పటికీ కొంతమంది మాత్రమే వైద్య సేవలను పొందుతున్నారని మిగిలిన వారు కూడా డబ్బును వృధా చేసుకోకుండా స్థానికంగానే వైద్య సేవలను పొందాలని తెలియజేశారు. ప్రస్తుతం దళిత కాలనీలోని ప్రజల ఆరోగ్య పరిస్థితులు నిలకడగానే ఉన్నాయని ఆయన సందర్భంగా ప్రభాతవార్తకు తెలియజేశారు.

# దివ్యాంగులకు వరం

## - ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



సూళ్లూరుపేట, మార్చి 18 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దివ్యాంగులకు ఉగాది సందర్భంగా దివ్యాంగ శక్తి అనేపేరుతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం దివ్యాంగులకు వరం లాంటిదని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. బుధవారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును ఆమె పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని తెలిపారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యం కల్పించే విధంగా సామాన్య ప్రజలకు వారు ఎందులోను తీసిపోరని నిరూపిస్తూ చంద్రబాబునాయుడు ఎన్నో మంచి నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ఇందులో భాగంగానే దివ్యాంగ శక్తి పథకమన్నారు. దివ్యాంగ శక్తిని ప్రతి దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఉపకరణాలను, ట్రైసైకిళ్లు, హ్యాండ్ స్టిక్స్, వినికిడి యంత్రాలను త్వరలోనే అందజేస్తుందని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలకు ప్రతి ఒక్కరు ధన్యవాదాలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, సీనియర్ నాయకులు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, కె.శ్రీధర్, కొండలరావు, ఇవి సురేష్, అలవల శ్రీనివాసరావు, ఎంపిడిఓ మురళీ, ఆర్టీసీ డిపో మేనేజర్ కళ, పర్వతరెడ్డి చంద్రారెడ్డి, పాకం వెంకటసుబ్బయ్య, సామంతమల్లాం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

## - ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, మార్చి 18, ప్రభాతవార్త



ముస్లింలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని జామియా మసీదులో ముస్లింలకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందును అందజేశారు. ఇమాములు జీతాల కోసం 45 కోట్ల రూపాయలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసిందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ముస్లింలను పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చిందని తెలిపారు. ఎలాంటి సమస్యలను దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తానని చెప్పారు. ముస్లింలు ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు గౌస్ బాషా, కరిముల్లా, మస్తాన్, ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, రూరల్ మండల్ పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి, మాజీ పోలేరమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ మురళీకృష్ణ, సొసైటీ అధ్యక్షులు వెంకట ముని, సిఐ ఏవి రమణ, ఎస్సై ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ సందర్శించిన డాక్టర్ లిఖిత



బాలాయపల్లి, మార్చి 18, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బాలాయపల్లి సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ లిఖిత బుధవారం సందర్శించారు. అక్కడ విద్యార్థులకు అందిస్తున్న వసతులు అడిగి తెలుసుకున్నారు. మ్యాట్రిన్ చెంచురత్నమ్మను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న భోజనం, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని విద్యార్థినిలకు ఆమె సూచించారు. టాయిలెట్స్, బాత్రూలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కో కోరారు తద్వారా వ్యాధులు దరిచేరవన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని లేకుంటే వ్యాధులు సోకుతాయని అన్నారు. పీరియడ్స్ సమయంలో ప్యాడ్స్ వా డాలని బాలికలకు సూచించారు. హెచ్‌పివి వ్యాక్సిన్ల క్యాన్సర్ సోకకుండా వేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు గాని సంరక్షకులు గాని తీసుకుని వచ్చి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సినేషన్ వేసుకోవాలని సూచించారు. ఈ హాస్టల్ విజిట్‌లో సిహెచ్ఓ నీరజ, హెల్త్ సూపర్వైజర్ రాజేశ్వరి, అనురాధ, ప్రసన్న, మ్యాట్రిన్ చెంచురత్నమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం - ఎంపీపీ



వెంకటగిరి, మార్చి 18, ప్రభాతవార్త

దివ్యాంగులకు బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తామని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నట్లు ఎంపీపీ తంబిరెడ్డి తనుజ రెడ్డి తెలిపారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణవసతి కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకంలో భాగంగా దివ్యాంగుల కోసం ఇంద్రధనస్సు పథకం పేరుతో ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. దివ్యాంగులతోపాటు సహాయకులుగా వేరే వారు కూడా బస్సులలో వెళ్లవచ్చని తెలిపారు. 40 శాతం వికలాగత్వం ఉన్నవారు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు అన్నిటినీ అమలు చేసినట్లు తెలిపారు. దివ్యాంగులతో పాటు బస్సులలో కొంత దూరం ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రసాదరావు, కమిషనర్ ఈగ కిరణ్, డిపో మేనేజర్ రామకృష్ణ, ఏఎంసి చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి రెడ్డి, మాజీ పట్టణం పార్టీ అధ్యక్షుడు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# తడ కుప్పం పాఠశాలకు మైక్ వితరణ

తడ మార్చి18 ప్రభాతవార్త

ప్రభాత వాత్తడ కుప్పం మోడల్ ప్రైమరీ పాఠశాలకు ప్రత్యేక అవసరాల నిమిత్తం గ్రామ పెద్దలు మైక్ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ అభ్యర్థన మేరకు గ్రామస్తులు మైక్ ను అందజేశారు పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న గ్రామస్తులకు ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సెల్వం, దేశప్పన్, శేఖర్, వినోద్, జగదీష్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రాసుద్దీన్ వైస్ చైర్మన్ వెన్నెల, సతీష్ అజిత్ సురేష్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



సూళ్లూరుపేట, మార్చి 18 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సీఐ ఎం.మురళీకృష్ణ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వేసవి కాలంలో పరీక్షలు రాసేందుకు వెళుతుండగా వారికి చల్లదనం కోసం మజ్జిగను పంపిణీ చేసినట్లు సీఐ తెలిపారు. విద్యార్థులు పరీక్షలు ఎలాంటి టెన్షన్ లేకుండా రాయాలని విద్యార్థులకు సూచించారు.

# 485వ నేత్రదానం



తడ మార్చి18 ప్రభాతవార్త

ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సూళ్లూరుపేట వారి ఆధ్వర్యంలో జరుగుతున్న నేత్రదాన మహా ఉద్యమంలో భాగంగా బుధవారం తడ మండలం చేనిగుంట బీసీ కాలనీ వాస్తవ్యురాలు అండగుండాల రమణమ్మ 80 సంవత్సరాలు మృతి చెందారు వారి మరణానంతరం వారి కుటుంబ సభ్యుల అంగీకా రంతో కార్నియాలను సేకరించి శంకర్ నేత్రాలయం వారికి అందజేశారు రమణమ్మ మరణించినప్పటికీ నేత్ర తానం ద్వారా ఇద్దరి జీవితాలలో వెలుగు నింపింది.

# గోకులకృష్ణ కళాశాలలో విద్యార్థుల ఘర్షణ

సూళ్లూరుపేట, మార్చి 18 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని శ్రీగోకులకృష్ణ కళాశాలలో ఇరువర్గాలకు చెందిన విద్యార్థులు బుధవారం ఘర్షణ పడిన సంఘటన పట్టణంలో కలకలం రేపింది. ప్రశాంతతకు మారుపేరుగా ఉండే గోకులకృష్ణ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నడూ లేనివిధంగా ఇటువంటి సంఘటన చోటుచేసుకోవడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కళాశాలలో చదువుతున్న దొరవారిసత్రం మండలం నెలబల్లి గ్రామానికి చెందిన ఒక విద్యార్థి సూళ్లూరుపేటకు చెందిన మరో విద్యార్థితో ఘర్షణకు దిగడంతో ఈ వివాదం మొదలైంది. దీంతో సూళ్లూరుపేటకు చెందిన విద్యార్థి తనకు మద్దతుగా కొంతమందిని తీసుకొచ్చి నెలబల్లికి చెందిన విద్యార్థిపై దాడికి పూనుకోవడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు గోకులకృష్ణ కళాశాల వద్దకు వెళ్లి పరిస్థితిని అదుపు చేశారు. సిసి ఫుటేజిని పరిశీలించి కళాశాల యాజమాన్యం ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అజయ్‌కుమార్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వైసిపి మైనారిటీ నేత మృతి

తడ మార్చి18 ప్రభాతవార్త



మండలం వైయస్సార్సీపి ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు సర్దార్ (43) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు బుధవారం ఉదయం ఆరంబాకు నుండి తడవైపు బైక్ పై వస్తున్న సమయంలో శ్రీ సిటీ జీరో వద్ద ఎస్ ఆర్ టి ట్రావెల్ బస్సు బైకును ఢీకొట్టడంతో సర్దార్ అక్కడికక్కడే మృతి చెందారు బైక్ పై ప్రయాణిస్తున్న మరో యువకులకు బలమైన గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు సర్దార్ మృతి దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఘటనపై ఎస్సై కొండప్ప నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆస్తి పన్ను చెల్లిస్తే వడ్డీలో 50 శాతం రాయితీ : కమిషనర్



వెంకటగిరి, మార్చి 18, ప్రభాతవార్త

ఆస్తి పన్ను ఈనెల 31వ తేదీ లోపల చెల్లిస్తే వడ్డీలో 50 శాతం రాయితీ వస్తుందని మున్సిపల్ కమిషనర్ ఈగ కిరణ్ తెలిపారు. భవనాలు, ఖాళీ స్థలాల పన్నును చెల్లించాలని కోరారు. పన్నులను సచివాలయాల్లో కానీ, బిల్ కలెక్టర్ల వద్ద గాని, నెట్ బ్యాంకులు చెల్లించవచ్చు. ఈ అవకాశాన్ని అందరూ సభ్యులు చేసుకోవాలి.

# నాయుడుపేటలో రైల్వే ఉద్యోగుల సమీక్ష సమావేశం

నాయుడుపేట, మార్చి 18, ప్రభాతవార్త

నాయుడుపేట రైల్వే స్టేషన్లో రైల్వే ఉద్యోగులతో సమావేశం బుధవారం నిర్వహించారు. రైల్వే ఎంప్లాయిస్ తో సౌత్ రైల్వే మద్దూర్ యూనియన్ సూళ్లూరుపేట బ్రాంచ్ బిఐసి మీటింగ్ లో సౌత్ రైల్వే మద్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎన్ కన్నయ్య ఆదేశలమేరకు చెన్నై డివిజనల్ సెక్రటరీ పాల్ మ్యాక్స్వెల్ జాన్సన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ: ఎంప్లాయిస్ యొక్క సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారిస్తామని అన్నారు. అలాగే ఉద్యోగులకు రావలసిన 8వ పే కమిషన్ వెంటనే ఇవ్వాలని రైల్వే శాఖని కోరారు. అలాగే జనవరి నుండి రావలసిన డిఎ కూడా వెంటనే 5 శాతం ఇవ్వవలసిందిగా రైల్వే శాఖను వాళ్ళు కోరారు. ఈ కార్యక్రమంలో డీపీ యువరాజ్, ఏడిఎస్ ప్రభు. బ్రాంచ్ సెక్రటరీ చెంచురత్నం, ముంచంద్ర, చిరంజీవి, పోలయ్య, ఎస్ పోలయ్య, విజయ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచులు ఘన సన్మానం



తడ మార్చి18 ప్రభాతవార్త

ప్రజాస్వామ్య బద్దంగా ప్రజల చేత ఎన్నుకోబడ్డ గ్రామ ప్రథమ పౌరుడు గ్రామ సర్పంచ్ పదవీకాలం ఐదేళ్లు పూర్తి కావడంతో గ్రామాల అభివృద్ధికి నిబద్ధతతో చిత్తశుద్ధితో అంకిత భావం వారు సేవలను గుర్తించి తడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి శేఖర్ నాయక్ ప్రభుత్వ అధికారులు సర్పంచులకు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలన్న లక్ష్యంతో సేవా గుణంతో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టి అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో గ్రామ ప్రథమ పౌరుడు బాధ్యత సమర్థవంతంగా నిర్వహించారని వారి చేసిన సేవలు ఇప్పటికీ గుర్తుండిపోతాయని కోని ఆడారు ఈ కార్యక్రమంలో తడ సొసైటీ చైర్మన్ వేనాటి శ్రీకాంత్ రెడ్డి మండల ఎంపీపీ రఘు, వైస్ ఎంపీపీ కుప్పంపాటి వెంకటేష్ సర్పంచులు పంచాయతీ కార్యదర్శిలు ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

# ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్

వాకాడు, మార్చి 18, ప్రభాతవార్త



వాకాడు మండల విద్యాధికారిగా ఏ విజయ్ కుమార్ ఎంఈఓగా (1) బుధవారం అదనపు బాధ్యతలతో చేపట్టారు. ఈయన తిరుపతి జిల్లా నాగలాపురం మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తూ పదోన్నతి పై వాకాడు మండల ఎంఈఓ 1గా నియమితులయ్యారు. ఈయన స్థానంలో పనిచేస్తున్న ఎంఈఓగా అదనపు బాధ్యతలు చేపడుతున్న ఆనంద్ బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్‌కు మండలంలోని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ఇద్దరు ఎంఈఓలు ఉండగా రెండవ ఎంఈఓ నసీం అలి ఉన్నారు. బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల చదువుతున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, విద్యార్థిని విద్యార్థులకు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించడమే ప్రధానోద్యేయంగా పిల్లలను ఆణిముత్యాలుగా చేయడమే తన లక్ష్యమన్నారు.

# చెరువులో పడి మహిళ మృతి

దొరవారిసత్రం, మార్చి 18, ప్రభాతవార్త



మండలంలోని నెలబల్లి గ్రామానికి చెందిన వాంకిల లతమ్మ రెడ్డి చెరువు లకు దుస్తులు ఉతకడానికి వెళ్లి ప్రమాదస్తు కాలుజారి చెరువులో పడి మృతి చెందారు. మృదేహాన్ని నాయుడుపేట లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# తిరుపతి అభివృద్ధి వేగవంతం

## -ఉప్పరపల్లి-మహిళా వర్సిటీ రోడ్డు విస్తరణకు శ్రీకారం

తిరుపతిరూరల్, మార్చి18 ప్రభాతవార్త:



తిరుపతి నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో మరో కీలక అడుగుపడింది. ఉప్పరపల్లి చెక్‌పోస్ట్ నుండి మహిళా యూనివర్శిటీ వరకు రోడ్డు విస్తరణ పనులకు బుధవారం తుడ చైర్మెన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే పులివర్తి నానిలు శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. తుడ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు ప్రజల్లో మంచి స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా తుడా చైర్మెన్ దివాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యఅతిధులుగా పాల్గొని పనులను ప్రారంభించారు. అభివృద్ధి పనులపై ప్రభుత్వం చూపుతున్న దృష్టి ప్రణాళికాబద్దంగా ముందుకు సాగుతున్న ప్రాజెక్టులపై వారు విశేషంగా మాట్లాడారు.

### ట్రాఫిక్ సమస్యలకు చెక్

ఉప్పరపల్లి నుంచి మహిళా యూనివర్శిటీ వరకు ఈ మార్గం తిరుపతి పరిసర ప్రాంతాలకు కీలకమైన రహదారి...రోజూ వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు ఈ మార్గాన్ని వినియోగిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఇరుకైన రహదారి వల్ల ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలు ప్రమాదాలకు ఈ రోడ్డు విస్తరణతో చెక్ పడనున్నది.

### రోడ్డు నాణ్యతలో రాజీ లేదు: తుడ చైర్మెన్

తుడ చైర్మెన్ డాలర్స్ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్గదర్శకత్వంలో తిరుపతి పరసర ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. నిర్ణీత గడువులోగా నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేసారు. విశాలమైన రహదారి విస్తరణ, మధ్యలో డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ, పాదాచారుల కోసం ప్రత్యేక ఫుట్‌పాత్‌లుచ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

### అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే పులివర్తి నాని

చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన రహదారులను ప్రాధాన్యత క్రమంలో పునరుద్ధరిస్తున్నామని పేర్కొన్నారు. తిరుపతిరూరల్లో ఈ రోడ్డును ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. తిరుపతి నగర అభివృద్ధిని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నేపథ్యంలో ఇలాంటి మౌలిక వసతుల ప్రాజెక్టులు రాజకీయంగా కూడా కీలకంగా మారనున్నాయి. రానున్న కాలంలో ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని ప్రాజెక్టులు ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, గాంధీపురం టిడిపి అధ్యక్షుడు ధన రాయల్, తుడ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిమ్‌లకు గాలి జగదీశ్ యువసేన ఇఫ్తార్ విందు



పుత్తూరు, మార్చి 18 ప్రభాతవార్త :

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గాలి జగదీశ్ యువసేన ఆధ్వర్యంలో పుత్తూరులో ముస్లిమ్‌లకు బుధవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. షాపు వీధి, భవానీనగర్, గేట్‌పుత్తూరు తదితర మొత్తం నాలుగు మసీదుల్లో వేలాది మంది ముస్లిమ్ సోదరులకు బిర్యానీ, పండ్లు పంచిపెట్టారు. అలాగే పుత్తూరులో ముస్లిమ్‌లు నివశించే ప్రాంతాల్లో సైతం బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వడమాలపేట, నగరి మండలాల్లో కూడా యువసేన తరపున ఇఫ్తార్ విందు ఇచ్చినట్టు యువసేన సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో గాలి జగదీశ్ యువసేన సభ్యులు కె.కిరణ్‌చౌదరి, కుట్టి, నవీన్, సూరి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వరదరాజుకు పట్టు వస్త్రాల సమర్పణ



శ్రీకాళహస్తి, మార్చి 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో తెలుగుసంవత్సరాది సందర్భంగా ప్రతి ఏడాది అందించినట్లే ఈ ఏడాది కూడా జై సుబ్రమణ్యం స్వామి ట్రస్టు చే అనంతనాయుడు సారథ్యంలో ట్రస్టు సభ్యులు పట్టు వస్త్రాలను అందించారు. బుధవారం ట్రస్టు తరపున స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. తరువాత పట్టు వస్త్రాలను నెహ్రూవీధి నుంచి ఆలయం వరకు వేదపండితుల వేద మంత్రాలతో మేళ తాళాలు మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఆలయం వద్ద ఎఇఓ హేమామాలిని,చిన్న ఆలయాల పర్యవేక్షకులు లక్ష్మయ్య, ఆలయ అర్చకులకు పట్టు వస్త్రాలను అందించారు.సారె అందించిన వారికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.

# ఎండల్లో వానొచ్చే....!

## తిరుపతి జిల్లాలో ఉరుములు వాన

తిరుపతి, మార్చి18 ప్రభాతవార్త:

ఎండా కాలం సూర్యుని వేడి తో జనం విలవిల లాడి పోతున్నారు. మార్చి రెండో వారం లోనే ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఇదే సమయంలో వాతావరణంలో మార్పు తో బుదవారం సాయంత్రం నుండి ఆకాశమేఘావృతమైంది. ఉరుములు తో జోరు వాన కురిసింది.కొంత వేడి ప్రభావం చల్లబడింది.అయినా జనం సేద దీరే పరిస్థితి లేదు.మళ్ళీ మళ్ళీ రావమ్మా.... వాన అంటూ జిల్లా ప్రజలు స్వాగతం పలుకుతున్నారు.

# దివ్యాంగజన బాంధవుడు సిఎం చంద్రబాబు

## - ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం



కుప్పం, మార్చి 18 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న దివ్యాంగజనులకు సిఎం చంద్రబాబునాయుడు బాంధవుడులా మారారని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోలో దివ్యాంగ శక్తి పథకంలో భాగంగా దివ్యాంగులకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంను ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్ బాబు, టిటిడి డైరెక్టర్ వైద్యంశాంతారాం, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిన సిఎం చంద్రబాబు ప్రస్తుతం దివ్యాంగులకు సైతం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం పట్ల సిఎంకు కృతజ్ఞ తలు తెలిపారు. పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు మాట్లాడుతూ దివ్యాంగులకు పెన్షన్లు సైతం పెంచిన ఘనత సిఎం చంద్రబాబుదేనన్నారు. కుప్పంలో ఇటీవలే 1200మంది దివ్యాంగులకు నూతన పెన్షన్లను మంజూరు చేశారన్నారు. మరో పక్క సిఎం చంద్రబాబు ఆదేశాలతో చుక్కల ట్రస్ట్ ద్వారా దివ్యాంగులకు ఉచితంగా శ్రీవారి దర్శనాలు సైతం కుప్పం నుంచి కల్పించడం జరుగుతోందన్నారు. టిటిడి డైరెక్టర్ వైద్యం శాంతారాం మాట్లాడుతూ దివ్యాంగులు తమకు మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని మరింత ఆదరించాలని కోరారు. కార్యక్రమాల్లో కుప్పం ఆర్డీఓ విజయలక్ష్మి, డిఎస్పీ పార్థసారథి,తహశీల్దార్ చిట్టిబాబు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, డిఎం టికె స్వామి, కడ సభ్యులు రాజ్‌కుమార్, సుగుణమ్మ,జిల్లా అధికార ప్రతినిధి సాంబశివం, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షుడు రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి నబి, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, కార్పోరేషన్ డైరెక్టర్లు వేణు, శరవణ, తిరుమగళ్, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోమశేఖర్, రెస్కో డైరెక్టర్ ఆర్ముగం, జనసేన ఇన్‌చార్జ్ నరేష్, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజ్, కోక్లస్టర్ శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానేతకు సర్వజన ఘన నివాళి

**నారా గిరీష్, నారా రోహిత్‌లతో ఎంఎల్‌ఏ పులివర్తి నాని**
**నారా రామ్మూర్తి నాయుడు 74వ జయంతి వేడుకలు**

*చంద్రగిరి, మార్చి 18 ప్రభాతవార్త:* చారిత్రాత్మక చంద్రగిరి నియోజకవర్గ ప్రజానేత దివంగత మాజీ



ఎంఎల్ఏ నారా రామ్మూర్తి నాయుడు 74వ జయంతిని పురస్కరించుకుని సర్వజనులు ఘననివాళులర్పించి, ఆయన సేవలను కొనియాడారు. దివంగత నారా రామ్మూర్తి నాయుడు పార్టీలకతీతంగా ప్రజాకర్షణతో పాటు ప్రజాభిమానం పొందిన నాయకుడుగా నేటికీ నియోజకవర్గంలో కీర్తించబడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన జయంతిని పురస్కరించుకుని నారావారిపల్లిలో బుధవారం నారా గిరీష్, నారా రోహిత్ పర్యవేక్షణలో నారా రామ్మూర్తి నాయుడు ఘాట్ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్ఏ పులివర్తి నాని రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన వారిని అభినందించారు. ఈ సందర భంగా ఆయన రామ్మూర్తి నాయుడు ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## ముస్లీమ్ సోదరులకు ఎంఎల్‌ఏ పులివర్తి నాని ఇఫ్తార్ విందు

చంద్రగిరి, మార్చి 18 ప్రభాతవార్త:



పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకుని ఎంఎల్ఏ పులివర్తి నాని ముస్లీమ్ సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక ఎంఎస్ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఎల్ఏ మాట్లాడుతూ ముస్లీమ్ సోదరులు రంజాన్ మాసంలో అత్యంత పవిత్రంగా నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు చేపడతారన్నారు. వేకువ జాము నుండి సూర్యాస్తమయం వరకు ఉపవాసంతో గడిపి తదుపరి ఉపవాసాన్ని విరమించి సామూహికంగా భోజనం చేస్తారని అన్నారు. సామాజిక ఐఖ్యతకు, సోదరభావానికి ప్రతీకగా భావించి సామూహికంగా భోజనం చేస్తారని అన్నారు. ప్రతి ఒక్కరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. ఖర్జూరాలతో పాటు రుచికరమైన మాంసాహార వంటలతో ఎంఎల్ఏ ముస్లీమ్‌లకు విందు ఇచ్చారు.టిడిపి మండల అధ్యక్షుడు ఏజి పల్లి బాల, మార్కెట్ యార్డు చైర్మన్ గౌస్‌భాషా, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, మార్కెట్ యార్డు చైర్మన్ రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, చంద్రగిరి క్లస్టర్ ఇన్‌చార్జ్ పోతల ప్రవీన్‌కుమార్, పన పాకం క్లస్టర్ ఇన్‌చార్జ్ మేడసాని కుమార్, పట్టణ అధ్యక్షుడు సక్కూరి ధనంజయ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదంలో మహిళపై దాడి

**న్యాయం జరగడంలేదని బాధితురాలి ఆవేదన**



చంద్రగిరి, మార్చి 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొటాలలో భూవివాదానికి సంబంధించి గ్రామానికి చెందిన విశ్వేశ్వరిపై నాగరాజు నాయుడు అనే వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన బుధవారం చోటుచేసుకున్నది. సుధీర్ఘ కాలం పాటు విశ్వేశ్వరి భూవివాదంపై రెవెన్యూ, పోలీస్ స్టేషన్, కోర్టు అంటూ తిరిగినట్లు తెలిసింది. ఎక్కడా తనకు న్యాయం జరగకపోవడంతో కోర్టును ఆశ్రయించి ఇంజెక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నట్లు తెలిపారు. అయితే ఇవేమీ పట్టించుకోని నాగరాజు నాయుడు కుటుంబం వివాదస్పద భూమిలోకి ప్రవేశించే ప్రయత్నం చేయడంతో అడ్డుకున్న ఆమెపై పోలీసుల ఎదుటే దాడికి పాల్పడ్డాడు. పోలీసులు విచారణ చేస్తున్నారు. కాగా దాడి విషయమై బాధితురాలు తరపు వారు తీసిన విడియోలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయ్యాయి. తనకు ప్రాణహాని వుందంటూ ఆమె చేసిన వాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.

## విజయపురంలో రైతన్న మీ కోసం కార్యక్రమం

విజయపురం, మార్చి 18 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన విజయపురం గ్రామంలో బుధవారం రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు, పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మూడో విడత అన్నదాత సుఖీభవ లబ్ధిదారులకు ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న పథకాల గురించి తెలియజేశారు. అనంతరం మై టీడీపీ యాప్‌లో ఫోటోలను అప్‌లోడ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి రజనీకుమారి, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్‌రాజు, పంచాయతీరాజ్ ఛాంబర్ ఉమ్మడి చిత్తూరు పార్టీ అధ్యక్షుడు చుక్క ధనంజయ యాదవ్, టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ముని భాస్కర్‌రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రఘురాజు, పార్టీ నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## పన్ను వసూళ్ళపై మున్సిపాలిటి కొరడా!

శ్రీకాళహస్తి, మార్చి 18 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మున్సిపాలిటి పన్ను వసూళ్ళపై కొరడా ఝుళిపించింది. మాటలేవు అన్నట్లు మున్సిపాలిటి కఠిన చర్యలు తీసుకుంటుంది. తేరువీధిలోని ఓ మఠానికి సంబంధించిన అతిథి గృహం పన్ను సకాలంలో చెల్లించకపోవడంతో సీలు తగిలించారు. వారు ఈ నెలాఖరు వరకు అవకాశం ఉంది కదా అని అభ్యర్ధిస్తున్నా అధికారులు ఖాతరు చేయక సీలు తగిలించారు. అంతేకాక నీటి పన్ను వసూళ్లకు సంబంధించి కూడా కఠినంగా నిర్ణయాలు తీసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్ ఇటుమున్సిపల్ సిబ్బందితో పాటు సచివాలయ ఉద్యోగులను పరుగులు తీయిస్తున్నారు. టార్గెట్లను నిర్ణయించి వసూలు చేయమంటే కఠినంగా వ్యవహరిస్తున్నారు. దాంతో ఉద్యోగులు 'నక్షత్రకుల్లు' మారారు. అధికారి ఆదేశాలు శిరసావహించాలి కాబట్టి ఇంటి వద్దకు వస్తే యజమాని సొమ్ములు చెల్లించాలి లేదు. ఇంటికి సీలుతో లేక నీటి సరఫరా కట్ ఏదో చర్య తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి వార్డులోనూ ప్రజలు ఇదేమి నిర్ణయం అంటూ బెంబేలెత్తుతున్నారు. ఇక నీటి పన్ను చెల్లించని వారిని గుర్తించి వెతికి వెతికి నీటి కొళాయిలను కట్ చేస్తున్నారు. ఓ ఇంటి యజమాని పన్ను17,536లు బకాయి ఉండగా ఆ ఇంటి నీటి సరఫరాను ఆపివేశారు.మోటార్ సీజ్ చేసారు. పన్నుల వసూళ్లకు సచివాలయ సిబ్బందితో పాటు,పారిశుధ్యకార్మికులను కూడా వినియోగించుకుంటున్నారు.ఈ దాడుల్లో రెవెన్యూ అధికారిచంద్రశేఖర్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోమశేఖర్,బాలచంద్ర,పిట్టర్లు సిబ్బంది పాల్గొంటున్నారు. అయితే మొత్తం డిమాండ్ రూ.2.74కోట్లు కాగా ఇప్పటికే రూ.1.08కోట్లు వసూలు చేసారు.

## అధ్వానమైన రోడ్డును బాగు చేయండి మహాప్రభు

- అమ్మో దుమ్ము బయట రావాలంటే భయం
- చిత్తూరు కోఆపరేటివ్ బ్యాంక్ సమీపంలో పైపు లైన్ వేశారు బొంద పూడవడం మరిచారు



*వరదయ్యపాళెం, మార్చి 18, ప్రభాతవార్త:* వరదయ్యపాళెం మండలం వరదయ్యపాళెం పంచాయతీ టౌన్ నందు సామాన్య ప్రజలు గ్రామస్తులు ప్రయాణికులు బయటి రావాలంటే దుమ్ము ట్రాఫిక్ జామ్ భయపడుతున్న ఉపాధి కోసం వెళ్లే ప్రయాణికులు స్థానిక ప్రజలు గత కొద్ది రోజుల క్రితం వాటర్ పైప్ లైన్ వేయడం కోసం రోడ్ సైడ్ కాలువలు తవ్వి వాటర్ పైప్ లైన్ వేసిన విషయం అందరికి తెలిసిన విషయమే పైప్ లైన్ కోసం తవ్విన గుంటను పూడవకపోవడం అదేవిధంగా గోవర్ధనపురం పాము లు కాలువ వెల్ పోస్ట్ దగ్గర అధ్వాన్నంగా మారిన గుంతలు ఈ కారణం చేత శ్రీ సిటీ, అపాచీ, ఉపాధి కోసం వెళ్లే ప్రయాణికులు, తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. అదే విధంగా సహకార బ్యాంక్ వద్ద పంచాయతీ వారు పైప్ లైన్ కోసం తవ్విన బొందని ఇంకా పూడవడం లేదు ఈ సమస్యను అధికారులు స్థానిక నాయకులు వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సంతకం ముందు ఆలోచించండి..

- అధికారుల బాధ్యత - ఒత్తిడికి లొంగకూడదు
- అధికారులకు డీవీఎంసీ మెంబర్ గుత్తి త్యాగరాజు

*వరదయ్యపాళెం, మార్చి 18, ప్రభాతవార్త:* ప్రభుత్వ వ్యవస్థలో అధికారులు కీలక పాత్ర పోషిస్తారు. వారి ప్రతి సంతకం, ప్రతి నిర్ణయం ప్రజల జీవితాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు అన్నారు. ఇలాంటి బాధ్యత గల స్థానాల్లో ఉన్నవారు రాజకీయ ఒత్తిడులకు లోనైతే, అది కేవలం వ్యక్తిగత సమస్యగా కాకుండా పరిపాలనా వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఇటీవల ఒక మండల స్థాయి అధికారి, ఒక రాజకీయ నాయకుడి సూచనలను అనుసరించి తీసుకున్న నిర్ణయం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఘటన చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన మరోసారి ఒక ముఖ్యమైన నిజాన్ని గుర్తు చేస్తోంది. అధికారిక విధుల్లో తీసుకునే ప్రతి నిర్ణయం చట్టబద్ధంగా, నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. రాజకీయ నాయకులు మారుతారు, పరిస్థితులు మారుతాయి. కానీ అధికారుల సంతకాలు మాత్రం రికార్డుల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని త్యాగరాజు అన్నారు. అందువల్ల తాత్కాలిక ఒత్తిళ్ల లేదా వాగ్దానాల కోసం తీసుకున్న తొందర పాటు నిర్ణయాలు, భవిష్యత్తులో తీవ్ర పరిణామాలకు దారి తీసే అవకాశముంది. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం" వంటి పరిస్థితులు ఏర్పడకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.ఇక్కడ ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది ఏమిటంటే అధికారులకు ఉన్న నిజమైన రక్షణ చట్టం, నియమాలు మాత్రమే. వ్యక్తులు కాదు. కాబట్టి, ప్రతి ఫైల్‌ను పరిశీలించే సమయంలో పారదర్శకత, నిబద్ధత, బాధ్యతతో వ్యవహరించడం అత్యంత అవసరం.ఈ నేపథ్యంలో, అధికారులకు ఒక స్పష్టమైన సందేశం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఒత్తిడికి లోనవద్దు. నిబంధనలు పాటించండి. మీ నిర్ణయాలకు మీరు బాధ్యత వహించండి.ప్రభుత్వ వ్యవస్థ బలంగా ఉండాలంటే, అధికారులు ధైర్యంగా, న్యాయంగా, నిష్పాక్షికంగా పనిచేయాలి. అదే మంచి పరిపాలనకు మూలం అని త్యాగరాజు అన్నారు.

## డోలు విద్వాంసులు రావిపాటి సత్యనారాయణకు ఉగాది పురస్కారం



*తిరుపతి హెల్త్, మార్చి 18, ప్రభాతవార్త:* ప్రముఖ డోలు విద్వాంసులు, తిరుపతి ఎస్.వి. సంగీత, నృత్య కళాశాల లెక్చరర్ డా. రావిపాటి సత్యనారాయణ దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో టాప్ గ్రేడ్ ఆర్టిస్ట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కారానికి ఎంపికయ్యారు. నాలుగు దశాబ్దాలుగా డోలు వాయిద్యంలో విశేష సేవలందిస్తున్న ఆయన, కంచి కామకోటి పీఠం ఆస్థాన విద్వాంసులుగా గుర్తింపు పొందారు. తిరుమల శ్రీవారి సేవలో 32 ఏళ్లుగా పాల్గొంటూ, దేశవిదేశాల్లో అనేక కచేరీల ద్వారా తెలుగు కళా వైభవాన్ని చాటారు. ఇప్పటికే ఆంధ్ర రత్న, గౌరవ డాక్టరేట్ వంటి పురస్కారాలు అందుకున్న ఆయనను ఈ ఏడాది ఉగాది పురస్కారం వరించడం పట్ల సంగీత లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. తనను ఈ గౌరవానికి ఎంపిక చేసినందుకు ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## భూమిని దౌర్జన్యంగా కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

*తిరుపతి హెల్త్, మార్చి 18, ప్రభాతవార్త* తరతరాలుగా తమ ఆధీనంలో ఉంటూ వ్యవసాయం




చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమకు జీవనాధారమైన భూమిని దౌర్జన్యంగా కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని జంపాల మల్లయ్య, జంపాల సుధాకర్ కుటుంబ సభ్యులు వేడుకున్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1946 నుంచి పుదుపట్ల పంచాయతీలో సర్వే నంబర్ 243/3 లో రెండు ఎకరాల 48 సెంట్లు తమ ఆధీనంలో ఉందని తెలిపారు. ఈ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనాధారం కొనసాగించేవారుమని వాపోయారు. అయితే భూమి విలువ పెరగడంతో పేదలమైన తమభూమి కోట్ల రూపాయల విలువ ఉండడంతో పుదిపట్ల పంచాయతీకి చెందిన రామచంద్ర నాయుడు కుమారులు చంద్రశేఖర్, మేఘనాదం తమ భూమిని ఆక్రమించేందుకు కుట్ర పన్నారని తెలిపారు. ప్రతిసారి వాళ్ల దౌర్జన్యంగా ఆక్రమణ చేస్తున్నప్పుడు తాము అడ్డుకుంటే తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2021లో తమ భూమిని చదును చేసి చెట్లు నిర్మాణం చేపట్టారని అప్పుడు అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు వెనక దగ్గరన్నారు. రాజకీయ అండ. ఆర్థిక బలంతో మళ్లీ గత రెండు వారాలుగా పేదలమైన తమ భూమిలో నిర్మాణాలు చేపట్టేందుకు కబ్జాదారులు ప్రయత్నం చేస్తున్నారని తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భూ కబ్జా ప్రయత్నం పై తగు విచారణ చేసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జంపాల కుటుంబ సభ్యులు నాగయ్య, నల్లక్కా, నాగమ్మ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ఘనత చంద్రన్న ప్రభుత్వానిదే : ఎమ్మెల్యే

*సత్యవేడు, మార్చి 18 ప్రభాతవార్త:* రాష్ట్రంలో ప్రత్యేక అవసరాల వ్యక్తులకు ఉచిత బస్సు ప్రయాణం



కల్పించిన ఘనత చంద్ర బాబునాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే ఆది మూలం అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్యవేడులో నిర్వహించిన దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాల వ్యక్తులకు ఉచిత బస్సు పాసులు పంపిణీ చేయడంతో పాటు వారిని దగ్గరుండి సత్యవేడు-తిరుపతి బస్సులో ఎక్కించి జెండా ఊపి ప్రారంభించిన పిమ్మట వారితో కలసి ఎమ్మెల్యే ప్రయాణించారు. మార్గ మధ్యంలో నాగలాపురంలో బస్సు ఆపి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గరుండి దివ్యాంగులకు ఉచిత బస్సును తిరుపతికి సాగనంపారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇకపై దివ్యాంగులు ఆర్టీసీ బస్సుల్లో తమ పాస్ చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చని స్పష్టం చేశారు. ఇంతటి మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. నాగలాపురంకు చెందిన చెల్లయ్య మరణించిన నేపథ్యంలో ఎమ్మెల్యే బుధవారం మధ్యాహ్నం పరామర్శించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్ద ఈటిపాకం గ్రామం వద్ద గుర్తు తెలియని యువకుడు మృతి



*సత్యవేడు, మార్చి 18 ప్రభాతవార్త:* సత్యవేడు మండలం పెద్ద ఈటిపాకం గ్రామం సమీపంలో ద్విచక్రవాహనంతో పాటు యువకుడు ఒకరు మృతి చెందారు. బుధవారం కొందరు గ్రామస్తులు దీన్ని గుర్తించారు. మృతి చెందిన యువకుడు వయసు దాదాపు 30 నుంచి 35 సంవత్సరాల లోపు ఉంటుందని చెబుతున్నారు. పెద్ద ఈటిపాకం వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు పక్కనే ఉన్న ఇంత చెట్టుకు ద్విచక్రవాహనం ఢీకొనడంతో వాహనంతో పాటు యువకుడు అక్కడే ఉన్న గుంతలో కింద పడి మృతి చెందినట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితమే ఈ ప్రమాద సంఘటన జరిగినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. దీనిపై శ్రీసిటీ పోలీసులు స్పందించి మృతి చెందిన యువకుడు చిరునామా, ఎక్కడ పని చేస్తున్నారు వంటి విషయాలపై దర్యాప్తు చేయాల్సి ఉంది.

## రైతు పక్షపాతి కూటమి ప్రభుత్వం

**ఏపి ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు**



*రామచంద్రాపురం, మార్చి 18 ప్రభాతవార్త:* కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని ఏపి ఎంఎస్ ఎంఈ డైరెక్టర్ చినబాబు అన్నారు. బుధవారం కమ్మపల్లి పంచాయతీలో టిడిపి కార్యకర్తలతో కలసి అన్నదాత సుఖీభవకు సంబంధించిన కరపత్రాలను రైతులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంట పెట్టుబడి సహాయం అందించడానికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు మంత్రి నారా లోకేష్ రాష్ట్రమంతా పాదయాత్ర చేపట్టి రైతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారని అన్నారు. ఆ సమస్యల పరిష్కారానికి ప్రభుత ్వం కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం పిఎం కిసాన్‌తో పాటు అన్నదాత సుఖీభవ పథకం అమలులో భాగంగా ఏడాదికి రూ.20 వేలు అన్నదాతల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు 50 శాతం సబ్సిడీతో యంత్ర పరికరాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రేణుక, కమ్మపల్లి రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి సీనియర్ నేత శివ యాదవ్ జన్మదిన వేడుకలు



*తిరుపతిరూరల్, మార్చి18 ప్రభాతవార్త:* తిరుపతిరూరల్ మండలం చిగురువాడ పంచాయతీ కొత్తూరులో టిడిపి సీనియర్ నాయకుడు వార్తాల శివ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరై వేడుకలను పండగ వాతావరణంలో జరిపారు. ఈ సందర్భంగా శివ యాదవ్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. గ్రామంలో పలు చోట్ల బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నేతపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేస్తున్న శివ యాదవ్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముచ్చేలి ప్రదీప్‌కుమార్‌రెడ్డి, తిరుచానూరు మార్కెట్ యార్డుచైర్మెన్‌మౌనిక మునిశేఖర్, వార్తాల శ్రీనివాస యాదవ్, నాగరాజయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా సీఐని కలిసిన ఆటో సంఘాల ప్రతినిధులు



*పాకాల, మర్చి 18, ప్రభాతవార్త* పాకాల పట్టణం సీఐ టి.చిన్న గోవిందు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, పాకాల పోలీసు స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లు, వారి సంఘాల ప్రతినిధులతో కలసి బుధవారం సిఐని సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అందరు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలి, అలాగే డ్రైవింగ్ లైసెన్స్, మరియు వాహన బీమా, పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా అందరు కలిగి ఉండాలి అని ట్రాఫిక్ నిభందనలు తప్పనిసరిగా పాటించాలి అని వారికి సూచించారు.

## పటిష్టంగా పదవ తరగతి పరీక్షలు



*పాకాల, మార్చి 18 ప్రభాతవార్త* ప్రస్తుతం పాకాల మండలంలో జరుగుతున్న 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలని రాష్ట్ర అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఆయన్ని తిరుపతి జిల్లా, నెల్లూరు జిల్లాల పరీక్షల నిర్వహణ పరిశీలకులుగా ప్రభుత్వం నియమించినందున పరీక్షల నిర్వహణలో భాగంగా బుధవారం రోజున పాకాల మండల విద్యా శాఖాధికారి కార్యాలయాన్ని వారు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మూడు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు సజావుగా సాగుతోందని పేర్కొన్నారు. ఇలానే మిగిలిన పరీక్షలు కూడా ఫగడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. 9వ తరగతి విద్యార్థులకు ఇది వరకే వార్షిక పరీక్షలు పూర్తి అయ్యాయి. అందువల్ల వారి కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బ్రిడ్జ్ కోర్స్‌ను అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహిస్తున్నందుకు ఎంఈఓ బాబ్జి అభినందించారు. ప్రతి రోజు పరీక్షణానంతరం మరుసటి రోజు పరీక్షల కోసం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు.ఎంఈఓ బాబ్జి, పరీక్షల చీఫ్ సూపర్ డెంట్స్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం పట్ల నాయకుల హర్షం



*పాకాల, మార్చి 18, ప్రభాతవార్త* పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని స్థానిక నాయకులు బుధవారం రోజున హఠాత్తుగా పరిశీలించారు. విద్యా ర్థులకు మెనూ ప్రకారం వంటలలో ఉపయోగిస్తున్న సరుకులు వాటి నా ణ్యత, వంటకు ప్రభుత్వం నుంచీ సరఫరా ఐయ్యే టువంటి బియ్యం, కూరగాయలు, కోడి గుడ్డు, చిక్కీ, పరిశీలించి ఈ మేరకు విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. భోజన సౌకర్యాల పట్ల ప్రజా ప్రతినిధులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాకాల మండల టీడిపి సీనియర్ నాయకులు కనకరాజు, శరవణ, బద్రి, పాకాల తెలుగు దేశం పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నిఖిల్ చౌదరి, ముని ప్రభాకర్ పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత నాణ్యంగా అందించడం ఒక శుభపరిణామం అని నాయకులు అన్నారు.

## 24న జిల్లా స్థాయి శాప్ లీగ్ అథ్లెటిక్స్ (మాస్టర్స్) పోటీలు

*తిరుపతి క్రీడ, మార్చి 18, ప్రభాతవార్త* ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ వారి ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, తిరుపతి ఆధ్వర్యంలో ఈ నెల 24న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ (మాస్టర్స్) పురుషుల, మహిళల అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించి, రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు ఎంపిక చేయనున్నా మని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి యన్. శశిధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్‌వి యూనివర్సిటీ గ్రౌండ్ జిల్లా స్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ అథ్లెటిక్స్ మాస్టర్స్ 35+, 45+ (100, 400, 800, 1500 మీ., లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్, హై జంప్, జావెలిన్, 4/100 రిలే) జరగనున్నాయి. ఈ జిల్లా స్థాయి పోటీల్లో రాణించిన వారు ఈ నెల 30, 31 తేదీల్లో గుంటూరు జిల్లాలో జరగనున్న అథ్లెటిక్స్ (మాస్టర్స్) రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొనాలని తెలిపారు. ఆసక్తి గలవారు ఈ.గోపి (9059606346), కె. వినోద్ (99666882029) టి. హిందూజ (7095636012) సంప్రదించాలన్నారు. ఈనెల 24న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ (మాస్టర్స్) టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌లో పాల్గొనుటకు శాప్ (క్రీడా యాప్) వెబ్‌సైట్‌లో ఈ నెల 21 నుండి ఆన్లైన్‌లలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి యన్. శశిధర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## నారా రామ్మూర్తి నాయుడు ఘాట్ వద్ద డాలర్స్ పుష్పాంజలి



చంద్రగిరి, మార్చి 18 ప్రభాతవార్త:

దివంగత మాజీ ఎంఎల్ఏ నారా రామ్మూర్తి నాయుడు జయంతిని పురస్కరించుకుని బుధవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి నివాళులర్పించారు. నారావారిపల్లిలోని నారా రామ్మూర్తి నాయుడు ఘాట్ వద్దకు చేరుకున్న ఆయన నారా గిరీష్, నారా రోహిత్‌లను ఆత్మీయంగా పలకరించారు. అనంతరం ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. రాజకీయాలలో రామ్మూర్తి నాయుడు పాత్రను కొనియాడారు.

# తిరుపతి డివిజన్

## జాబ్‌మేళాలో 113 మందికి ఉద్యోగాలు




పుత్తూరు, మార్చి 18 ప్రభాతవార్త : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 113 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్టు కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి తెలిపారు. కాలేజీ జవహర్ నాలెడ్జి సెంటర్ (జెకెసి) ఆధ్వర్యంలో జరిగిన మేళాలో 10 కంపెనీలకు చెందిన ప్రతినిధులఉు 150 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 113 మందిని ఎంపిక చేసి ఆఫర్ లెటర్లు అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు, ఉద్యోగాల్లో మార్పు కోరుకునే వారికి జాబ్ మేళా ఉపయోగకరంగా వుంటుందన్నారు. జాబ్‌మేళాలకు హాజరయ్యే విద్యార్థు లకు ఉద్యోగాలకు అవసరమైన స్కిల్స్‌పై అవగాహన కలుగుతుందన్నారు. డిగ్రీ చదివే విద్యార్థులు తరగతి పుస్తకాలతో పాటు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఎంపికైన వారిలో పుత్తూరు డిగ్రీ కాలేజీ విద్యార్థులు 89 మంది, కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు 24 మంది వున్నారని తెలిపారు. కార్యక్రమంలో జెకెసి కన్వీనర్ డాక్టర్ కె.శ్రీదేవి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వి.బాబూరావు, జెకెసి మెంటార్లు కిషోర్, డాక్టర్ పి.సుజన తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

### మెకానికల్ ఇంజనీరింగ్‌లో పరిశోధనకు గుర్తింపు...

## రామ్ ప్రసాద్‌కు డాక్టరేట్



తిరుపతి విద్య, మార్చి 18 ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి జి. రామ్ ప్రసాద్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు సీఈ రాజమాణిక్యం తెలిపారు.ఆచార్య పి. హేమ మార్గదర్శకత్వంలో"డెవలప్మెంట్ ఆఫ్ ప్రాసెస్ ఆప్టిమైజేషన్ అండ్ డిఫెక్ట్ అనాలిసిస్ ఇన్ ఫ్రిక్షన్ స్టిర్ వెల్డింగ్ ఆఫ్ సిమిలర్ అండ్ డిస్సిమిలర్ హై పర్ఫార్మెన్స్ అలాయ్స్" అనే అంశంపై ఆయన తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించినట్లు వెల్లడించారు.రామ్ ప్రసాద్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పరిశోధన జర్నల్స్‌లో వ్యాసాలు ప్రచురించడంతో పాటు పలు సదస్సుల్లో పరిశోధనా పత్రాలను సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## దూరవిద్య డిగ్రీ రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదల

తిరుపతి విద్య, మార్చి 18 ప్రభాతవార్త: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అనుబంధ దూర విద్యా విభాగం ఆధ్వర్యంలో ఏప్రిల్ 2025లో నిర్వహించిన ప్రథమ, ద్వితీయ సంవత్సర డిగ్రీ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు.పరీక్షల విభాగం డీన్ కొంగర సురేంద్రబాబు, పరీక్షలు నియంత్రణ అధికారి డాక్టర్ రాజమాణిక్యం వెల్లడిస్తూ, సంబంధిత ఫలితాలను విశ్వవిద్యాలయం అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా తమ ఫలితాలను పరిశీలించుకోవాలని సూచించారు.

## పొద్దు పొడవక ముందే గ్యాస్ కోసం బారులు



శ్రీకాళహస్తి, మార్చి 18 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ప్రజలు గ్యాస్ కోసం పొద్దు పొడవక ముందే గ్యాస్ ఏజెన్సిల ముందు బారులు తీరుతున్నారు. ఓ వైపు ప్రభుత్వం గ్యాస్ కొరత లేదంటూ ప్రకటనలు చేస్తున్నా వినియోగదారులు ఖాతరు చేయటం లేదు.శ్రీకాళహస్తిలో భారత్ గ్యాస్ ఏజెన్సిలు మూడు చోట్ల ఉన్నాయి. హెచ్‌పి గ్యాస్ ఒక చోట ఉంది. అత్యధికంగా భారత్‌గ్యాస్‌నే వాడుతున్నారు. ఇ ందులో ముఖ్యంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న మోడరన్ గ్యాస్ కంపెనీ ప్రధానంగా ఉంది. ఇక్కడ సుమారు 30వేల వరకు కనెక్షన్లు ఉన్నాయి.ఇందులో అధికంగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన కనెక్షన్లు ఉన్నాయి. ఇక్కడ డీలర్ అందించిన సమాచారంమేరకు ఇంటి వినియోగానికి సంబంధించి ఏలాంటి కొరత లేదని అయితే ఎవరు ఏం ప్రచారం చేసారో చేస్తున్నారో కాని పొద్దుపొడవక ముందే కార్యాలయం ఎదుట బారులు తీరుతున్నారని వివరించారు. రోజుకు సాధారణ రోజుల్లో 500 సిలిండర్ల కన్నా ఎక్కువ పోవని ఎండా కాలం మూడు నాలుగు వందలు మించవని కానీ ఈ సారి దుష్ప్రచారం వల్ల గ్రామాలకు చెందిన ప్రజలు అవసరం లేకున్నా గ్యాస్ కోసం వచ్చేస్తున్నారని డీలర్ విజయకుమార్ నాయుడు వివరించారు.రోజు 750 నుంచి 800 మంది గ్యాస్ కోసం పడిగాపులు పడుతున్నారన్నారు. పట్టణంలో ఈ సమస్య లేదని చుట్టుపక్కల గ్రామాల ప్రజలే ఎక్కువగా వస్తున్నట్లు వివరించారు. గతంలో గ్యాస్ కోసం మ్యానువల్ ఉండేదని ప్రస్తుతం అన్ని ఆన్‌లైన్ కావటంతో వినియోగదారులు తమ ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని వివరించారు. తాము దండం పెట్టి చెబుతున్నాము కానీ వినియోగదారులు వినటం లేదని విజయకుమార్‌నాయుడు వివరించారు. ప్రస్తుతం బుకింగ్ టైంకకూడా 35 రోజులకు పెంచినా వినియోగదారులు పట్టించుకోవటం లేదని ఆయన వివరించారు.మరి ఈ గ్యాస్ కష్టాలు తీరేదెప్పుడో అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

### ఇంటర్ పరీక్షలు ఖతం...స్టూడెంట్స్‌లో రిలీఫ్ జోష్

## విద్యార్థులు రిలీఫ్‌తో పాటు భావోద్వేగాల వెల్లువ

తిరుపతి విద్య, మార్చి 18 ప్రభాతవార్త: ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు పూర్తికావడంతో విద్యార్థుల్లో ఊరట కనిపించినప్పటికీ, అదే సమయంలో భావోద్వేగాల సంద్రం కూడా ఉప్పొంగింది. గత ఏడాది పాటు చదువుల్లో నిమగ్నమై, గత 25 రోజులుగా ప్రతి పరీక్షకు ఒత్తిడిని ఎదుర్కొన్న విద్యార్థులు చివరి పేపర్ ముగిసిన వెంటనే రిలీఫ్ ఫీలయ్యారు.పరీక్షా కేంద్రాల వద్ద ఆనంద క్షణాలు కళ్లకు కట్టినట్టుగా కనిపించాయి. కొందరు విద్యార్థులు "ఇక టెన్షన్ ఫ్రీ" అంటూ చిరునవ్వులు చిందించగా, మరికొందరు తమ స్నేహితులతో గడిపిన రోజుల్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ముఖ్యంగా, రెండు సంవత్సరాల పాటు కలిసి చదివిన స్నేహితులు విడిపోవాల్సిన సమయం రావడంతో "మళ్లీ కలుద్దాం" అనే మాటల్లో కొద్దిగా బాధ దాగి ఉంది.విద్యార్థినులు ఆనందాన్ని పంచుకుంటూ ఫోటోలు దిగుతూ ఉండగా, బాలురు ఉత్సాహంతో తమ భావాలను డ్యాన్స్‌లు, కేకల రూపంలో వ్యక్తపరిచారు. మరోవైపు తల్లిదండ్రులు పిల్లల కష్టానికి ముగింపు దొరికిందని ఆనందం వ్యక్తం చేశారు.ఇక అందరి దృష్టి ఫలితాలపై నిలిచింది. పరీక్షలు ఎలా రాశామన్న ఆశతో పాటు, భవిష్యత్‌పై ఆశలు, ఆందోళనలు కలగలసిన పరిస్థితి నెలకొంది. పరీక్షల ఒత్తిడికి ముగింపు పలికినా, జీవితంలోని తదుపరి దశకు సిద్ధమవుతున్న విద్యార్థుల ప్రయాణం ఇక్కడి నుంచే కొత్త మలుపు తీసుకోబోతోంది. బై బై... సీయూ అంటూ చెమర్చిన కళ్లతో తల్లిదండ్రులతో కలసి వారి స్వస్థలాలకు బయలుదేరి వెళ్లారు.

## స్విమ్స్‌లో పలు అభివృద్ధి పనులు... వైద్య సేవలపై సమీక్ష సమావేశం



తిరుపతి హెల్త్, మార్చి 18 ప్రభాతవార్త: శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ హాస్పిటల్‌లో బుధవారం టిటిడి జె.ఈ.వో డా. శరత్ వివిధ విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారని స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలిపారు. టిటిడి జెఈవో డా. శరత్ అధ్యక్షతన స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ హాస్పిటల్‌లోని వివిధ విభాగాధిపతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వైద్యులకు పలు సలహాలు, సూచనలు చేశారు. స్విమ్స్ రెనివేషన్ బిల్డింగ్లను త్వరలో అందుబాటులో తీసుకురావలని, పేదలకు డా. యన్.టి.ఆర్ వైద్య సేవ పథకం ద్వారా సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ పేషంట్స్ సౌకర్యార్థం ఇవెనింగ్ పే క్లినికను ప్రారంభించామని, అదే విధంగా కార్డియాక్ హెల్త్ చెక్ అప్ ప్యాకేజీలను కూడా అందుబాటులో వున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డీన్ డా. అలోక్ సచిన్, రిజిస్ట్రార్ డా. అపర్ణ ఆర్ బిట్లా, మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్, వివిధ విభాగాధిపతులు, టిటిడి ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి బస్టాండ్ లో దోపిడీ... దాహార్తిపై ధరల దండయాత్ర!




తిరుపతి రవాణ, మార్చి 18 ప్రభాతవార్త: పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతి బస్టాండ్‌లో అడుగుపెట్టాలంటేనే ప్రయాణికులు భయంతో వణికిపోతున్నారు. ప్రాణం నిలబెట్టుకోవడానికి గుక్కెడు నీళ్ల కొనాలన్నా, ఆకలి తీర్చుకోవడానికి బిస్కెట్ ప్యాకెట్ ముట్టుకోవాలన్నా అక్కడి వ్యాపారులు చుక్కలు చూపిస్తున్నారు. ఎంఆర్‌పీ (ఎం ఆర్ పి) అనే మాట అక్కడ అపహాస్యమవు తోంది. బస్టాండ్ నిండా"నిలువు దోపిడ్డీ రాజ్యమేలుతోంది.

**దాహార్తిపై గొడ్డలి దెబ్బ... నీటి చుక్కకూ నిలువు దోపిడ్డీ**

తీర్థయాత్రల కోసం వచ్చే భక్తులు, ఊర్లకు వెళ్లే ప్రయాణికులు మండుతున్న ఎండలో నీళ్ల బాటిల్ కొనాలంటే హడలిపోతున్నారు. రూ. 20 బాటిల్‌ను రూ. 30 నుండి రూ. 40 కి విక్రయిస్తూ ప్రయాణికుల గొంతు కోస్తున్నారు. ఎంఆర్‌పీ రేటు అడిగితే"ఇక్కడ ఇంతే.. కావాలంటే తీసుకో లేదంటే ప్ో అనే దురహంకార సమాధానాలు ఎదురవుతున్నాయి. దాహంతో ఉన్న సామాన్యుడి అసహాయతను వ్యాపారులు పెట్టుబడిగా మార్చుకుంటున్నారు. పసిపిల్లల గొంతు తడపడానికి కూడా అధిక ధర చెల్లించక తప్పని దుస్థితి నెలకొంది.

**రెంట్ల సాకు... లంచాల ఊబి అడ్డగోలు దోపిడీకి అల్లికలు:**

ఎందుకు ఎక్కువ రేటు అమ్ముతున్నారని ప్రశ్నిస్తే, షాపు యజమానులు చెప్పే సమాధానాలు వింటే ఆశ్చర్యం కలగక మానదు. తాము కట్టే అద్దెలు లక్షల్లో ఉన్నాయని, పై అధికారులకు భారీగా లంచాలు ముట్టజెప్పాలని బాహాటంగానే చెబుతున్నారు. ఈ లంచాల భారాన్ని, అధిక అద్దెలను సామాన్య ప్రయాణికుల నెత్తిన రుద్దుతున్నారు. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక ఉన్న "అంతర్యం ఏమిటో అందరికీ అర్థమవుతూనే ఉంది. వ్యవస్థలో పేరుకుపోయిన అవినీతి సామాన్యుడి ఆకలిని మింగేస్తోంది.

**తినుబండారాల అరాచకం: పాత సరుకు.. పదింతల ధర**

కూల్ డ్రింక్స్ మొదలుకొని చిప్స్ ప్యాకెట్ల వరకు ప్రతి వస్తువుపై అదనపు వసూళ్ల యథేచ్ఛగా సాగుతున్నాయి. కూలింగ్ ఛార్జీల పేరుతో ఐదు నుండి పది రూపాయలు అదనంగా వసూలు చేయడం అక్కడ ఆనవాయితీగా మారింది. నాణ్యత లేని స్నాక్స్, గడువు ముగియడానికి దగ్గరగా ఉన్న వస్తువులను కూడా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అడిగే నాథుడు లేకపోవడంతో వ్యాపారుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. సామాన్యుడు కష్టపడి సంపాదించిన సొమ్ము ఇలా బస్టాండ్ మాఫియా పాలుకావడం శోచనీయం.

**అధికారుల మౌనం.. సామాన్యుడి రోదన... ఎప్పుడు మారుతుందీ వ్యవ?**

బస్టాండ్‌లో ఇంత బహిరంగంగా దోపిడీ జరుగుతున్నా, పర్యవేక్షి ంచాల్సిన విజిలెన్స్ అధికారులు, ఆర్టీసీ యజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ఫిర్యాదు చేసినా ఫలితం ఉండదని ప్రయాణికులు నిరాశతో మిన్నకుండిపోతున్నారు. తనిఖీలు కేవలం తూతూమంత్రంగా సాగుతుండటంతో వ్యాపారులకు భయం లేకుండా పోయింది. కళ్ళు కాయలు కాచేలా నిరీక్షి స్తున్న ప్రయాణికుల ఆవేదన ఎవరికి వినబడుతుంది? సామాన్యుడి గుండె మండుతున్నా, అధికారుల కుర్చీలు మాత్రం కదలడం లేదు.

**తిరుపతి ప్రతిష్టకు మాయని మచ్చ... యాత్రికుల శాపనార్థాలు**

ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతి నగరం బస్టాండ్ దోపిడీ వల్ల అపవాదు మూటగట్టుకుంటోంది. వేల మైళ్ల దూరం నుండి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ జరుగుతున్న అన్యాయాన్ని చూసి ఛీత్కరించుకుంటున్నారు. నీళ్ల బాటిల్ దగ్గర కూడా నీతి మాలిన వ్యాపారం చేయడం మన సంస్కృతికే అవమానం. పాలకులు, ఉన్నతాధికారులు ఇప్పటికైనా మేల్కొని ఈ దోపిడీని అరికట్టకపోతే, తిరుపతి బస్టాండ్ అంటే"నమ్మకానికి మరణ శాసనంగా మారిపోతుంది. సామాన్యుడి ప్రాణం తీసే ఈ ధరల దండయాత్రకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైంది.

## కౌమారదశ బాలికలు జాగ్రత్తగా ఉండాలి

శ్రీకాళహస్తి రూరల్, మార్చి 18 ప్రభాతవార్త: ఐసిడిఎస్ శ్రీకాళహస్తి ప్రాజెక్టు సిడిపిఓ శాంతి దుర్గ వారి ఆధ్వర్యంలో బీవీ పురం గ్రామంలో కౌమార దశలో గర్భం దాల్చడం వల్ల వచ్చే దుష్పరిణామాలు వాటిని ఎలా నివారించాలి ఈ కౌమార దశలో గర్భం దాల్చడం వల్ల తక్కువ బరువుతో ఉండే పిల్లలు పుడతారని వారికి శారీరక మానసిక ఎదుగుదల ఇతరులతో పోలిస్తే అంత మెండుగా ఉండదని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌమార దశలో గర్భం దాల్చడానికి ఉన్న ముఖ్య కారణం ఏంటంటే బాల్యవివాహాలు కాబట్టి మనము వాటిని ఎక్కడా జరగకుండా చూసుకోవాలి. బాల్యవివాహాలు జరగడం వల్ల ఆర్థిక మరియు మానసిక వికాసమే కోల్పోవడం కాక వారి హక్కులు కూడా కోల్పోయే పరిస్థితి ఉంది అని వివరించారు. బాల్యవివాహాలను అరికట్టి, కౌమార దశలో గర్భం దాల్చడం ఎదుగుదల లేని పిల్లలను మనము అరికట్టవచ్చు అన్నారు. ఆమెతోపాటు ఈ కార్యక్రమంలో భాగంగా బీవీపురం, గొల్లపల్లి, రామానుజ పల్లి కుంటిపూడి, బీవీపురం ఎస్టి అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం ఎమ్మెల్యే హెచ్ పి ఆశ ఏఎన్ఎం, విద్యా శాఖకు సంబంధించి వివిపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సదరన్ సర్టిఫికెట్ల స్లాట్లను బుక్ చేసుకోండి

తొట్టంబేడు, మార్చి 18 ప్రభాతవార్త: తొట్టంబేడు మండలంలో మార్చి నెల నుంచి మే 2026 వరకు ప్రతి సోమవారం, మంగళవారాల్లో సదరం సర్టిఫికెట్లను స్లాట్లను మీ మీ సచివాలయంలో బుక్ బుక్ చేసుకోవచ్చని మండల అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజనాయుడు బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం మరియు మంగళవారం సదరం సర్టిఫికెట్లను స్లాట్లను మీ మీ సచివాలయంలో బుక్ చేసుకోవాలని, వారికి ఏదైనా తెలియని లోటుపాట్లు గురించి మండల ఇన్చార్జులు, మహిళ నాయకురాలు ,యూనిట్లు ,క్లస్టర్లు అందరూ వారి గ్రామాల్లో ఉన్నటువంటి అంగవైకల్యం కలిగిన వారందరికీ సదరం సర్టిఫికెట్లు ఇప్పించవలసిందిగా మంజూరు చేయాల్సిందిగా ఆయన కోరారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడిగా చిన్న ఎంపిక



తిరుపతి విద్య, మార్చి 18 ప్రభాతవార్త: ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడిగా ఎస్వీయూకు చెందిన విద్యార్థి నాయకుడు ఎస్. చిన్నను ఎంపిక చేశారు. విశాఖపట్నంలో గత రెండు రోజులుగా నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ వర్సిటీల కన్వెన్షన్‌లో రాష్ట్ర కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. ఎస్వీయూలో ఏఐఎస్ఎఫ్ పలు హోదాలలో విద్యార్థి నాయకుడిగా పనిచేసిన చిన్న, విద్యారంగ సమస్యలపై చురుకుగా స్పందిస్తూ పనిచేయడం వల్ల ఆయనను ఈ పదవికి ఎంపిక చేసినట్లు కమిటీ వెల్లడించింది.ఈ సందర్భంగా చిన్న మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి బాధ్యతలు రావడం తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.అలాగే, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర వర్సిటీల కోకన్వీనర్‌గా టి. వెంకటేష్‌ను కూడా ఎంపిక చేశారు.

## ఎస్వీయూ కీలక పాత్ర పోషించాలి: సీవీ శ్రీధర్



తిరుపతి విద్య, మార్చి 18 ప్రభాతవార్త: వేగంగా అభివృద్ధి చెందుతున్న క్వాంటమ్ టెక్నాలజీ రంగానికి దోహదపడేలా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర క్వాంటమ్ మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్ పిలుపునిచ్చారు. బుధవారం ఎస్వీయూ వీసీ చాంబర్‌లో నిర్వహించిన సమా వేశంలో ఆయన క్వాంటమ్ టెక్నాలజీలలో అభివృద్ధి చెందుతున్న అవకాశాలపై విశ్వవిద్యాలయ అధికారులతో చర్చించారు.2030 నాటికి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని ప్రపంచ స్థాయి కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దృష్టిని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో పరిశోధన, ఆవిష్కరణ, పరిశ్రమల ఆధారిత విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.క్వాంటమ్ కంప్యూటింగ్, కమ్యూనికేషన్, క్రిప్టోగ్రఫీ, సెన్సింగ్, ఫోటోనిక్స్, అధునాతన హార్డ్‌వేర్ అభివృద్ధి వంటి రంగాలలో విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ రంగాల్లో విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులను సిద్ధం చేయడంలో ఎస్వీయూ కీలక పాత్ర పోషించగలదని అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో వీసీ టాటా నర్సింగరావు, రెక్టార్ అప్పారావు, పలు కళాశాలల ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు సజావుగా ముగింపు

తిరుపతి విద్య, మార్చి 18 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. గత నెల 23వ తేదీ నుంచి 84 పరీక్షా కేంద్రాలలో జరిగిన ఈ పరీక్షలు బుధవారం తో పూర్తయ్యాయి.బుధవారం నిర్వహించిన ద్వితీయ సంవత్సరం కెమిస్ట్రీ పేపర్2 పరీక్షకు 24,332 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 23,999 మంది హాజరయ్యారని, 333 మంది గైర్హాజరైనట్లు ఆర్ఎఓ జి. రాజశేఖరరెడ్డి తెలిపారు. మంగళవారం తో ప్రథమ సంవత్సరం పరీక్షలు పూర్తికాగా, బుధవారం తో ద్వితీయ సంవత్సరం పరీక్షలు కూడా ముగిశాయని వెల్లడించారు.పరీక్షలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించామని, దీనికి సహకరించిన జిల్లా అధికారులకు, ఇంటర్మీడియట్ కళాశాలల బోధన, బోధనేతర సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇక ఇప్పటికే స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతుండగా, వచ్చేనెల రెండవ వారంలో ఫలితాలు విడుదల చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## బీటెక్ ఫైనల్ సెమ్ పరీక్షలకు షెడ్యూల్ విడుదల

తిరుపతి విద్య,మార్చి 18 ప్రభాతవార్త: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) పరిధిలో బీటెక్ అన్ని బ్రాంచీల ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం 8వ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఈ పరీక్షలు వచ్చేనెల 13వ తేదీ నుంచి ప్రారంభమవనున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ రాజామాణిక్యం తెలిపారు.పరీక్షలకు హాజరుకావాలనుకునే విద్యార్థులు ఈనెల 18వ తేదీలోపు పరీక్ష ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోపు దరఖాస్తులు పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు.అలాగే, పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు వచ్చేనెల 10వ తేదీ నుంచి జారీ చేయనున్నట్లు వెల్లడించారు.

## రోహిత్ వేముల చట్టం అమలు చేయాలి



తిరుపతి విద్య, మార్చి 18 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో సమానత్వాన్ని నెలకొల్పేందుకు రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని విద్యార్థి సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. యూజీసీ సూచనలను పరిగణలోకి తీసుకుని ఈ చట్టాన్ని అన్ని వర్సిటీలలో అమలు చేయాలని కోరింది.ఎస్వీయూ అన్నమయ్య భవన్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యార్థి నాయకులు మాట్లాడుతూ యూజీసీ ఈక్విటీ బిల్లును దేశవ్యాప్తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల్లో కుల వివక్షత పెరుగుతోందని, దీని కారణంగా విద్యార్థులు, పరిశోధకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రతి వర్సిటీలో ఈక్విటీ కమిటీలు ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలు, మహిళలు, వికలాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రోహిత్ వేముల చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఐ, ఏఐఎస్ఎఫ్, వైఎస్సార్సీపీ, పీడీఎస్‌యూ, ఎన్ఎల్ఎస్ఏ, జీఎన్ఎస్, ఓబీసీ విద్యార్థి సంఘం, ఏపీ విద్యార్థి హక్కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు మరో అవకాశం...

## ఏపీ పీజీసెట్ దరఖాస్తుల గడువు పొడిగింపు

తిరుపతి విద్య, మార్చి 18 ప్రభాతవార్త: ఏపీ పీజీసెట్2026 ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు మరో అవకాశం లభించింది. రాష్ట్రంలోని యూనివర్సిటీలలో పీజీ కోర్సుల ప్రవేశాల కోసం నిర్వహించే ఈ పరీక్షకు దరఖాస్తుల గడువును ఈనెల 28వ తేదీ వరకు పొడిగించినట్లు కన్వీనర్ ప్రొఫెసర్ వి. పద్మావతి తెలిపారు.ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు మరియు విద్యార్థుల అభ్యర్థన మేరకు గడువును మరోసారి పొడిగించినట్లు ఆమె వెల్లడించారు. ఇంకా దరఖాస్తు చేయని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పరీక్షకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం ఉన్నత విద్యామండలి వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని, లేదా 7989691372 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## విద్యతో పాటు విలువల బోధనపై పాఠశాలల దృష్టి



తిరుపతి విద్య మార్చి 18 ప్రభాతవార్త: ప్రస్తుత సమాజంలో విద్యతో పాటు మానవ విలువల పెంపుపై పాఠశాలలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నాయని గీతం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని సూచించారు.పాఠశాలల్లో క్రమశిక్షణ, బాధ్యత, పరస్పర గౌరవం వంటి విలువలను విద్యార్థుల్లో నూరిపోసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. మంచి ప్రవర్తన, సదాచారం అలవాటు చేసుకోవడం అవసరమని సూచించారు. చైర్ పర్సన్ పాలడుగు విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఎస్‌డిహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం




తిరుపతి విద్య, మార్చి 18 ప్రభాత వార్త: విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నైపుణ్యాల పెంపుకు దోహదపడేలా ఎస్‌డిహెచ్‌ఆర్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం అశోక్ ప్యాలెస్‌లో ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ డీవీఎస్ చక్రవర్తి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రేరణాత్మకంగా నిలిచింది. ముఖ్య అతిథులుగా హాజరైన విశ్వం ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ డా. ఎన్. విశ్వనాథరెడ్డి, సైకాలజిస్ట్ డా. గంపా నాగేశ్వర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డా. గంపా నాగేశ్వర్"సో వాట్ ", డోన్ ట్ ఫియర్ " అనే సందేశాల ద్వారా భయాన్ని జయిస్తూ ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఉష సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. గత విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన టాపర్స్‌కు, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చైర్మన్ చక్రవర్తి రెడ్డి మాట్లాడుతూ తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేశారు.

## పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు

వరదయ్యపాలెం, మార్చి 18 ప్రభాతవార్త: వరదయ్య పాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పరీక్షలు ఎస్సై మల్లికార్జున్ ఆధ్వర్యంలో పకడ్బందీగా జరుగుతున్నాయి. తగిన పోలీస్ సిబ్బంది లేకపోవడంతో స్వయంగా ఎస్సై మల్లికార్జున్ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ పరీక్షలను పర్యవేక్షిస్తుండటంతో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతోంది. పరీక్ష కేంద్రం ఆవరణంలో ఎవరిని అనుమతించక పకడ్బందీగా నిర్వహిస్తుండటంతో పరీక్షల నిర్వహణ అధికారులు సైతం హాయిగా ఊపిరి పీల్చుకుంటున్నారు.

## ప్రైవేటు విద్యా సంస్థల బస్సులను... తనిఖీ చేసిన అధికారులు





రేణిగుంట మార్చి18 ప్రభాతవార్త: రేణిగుంట మండలంలో ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల బస్సులను తిరుపతి రీజినల్ ట్రాన్స్పోర్ట్ అధికారి మురళీమోహన్ ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్లు బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. బస్సుల ఫిట్నెస్ లను పరిశీలించారు. బస్సులను నడుపుతున్న డ్రైవర్ల లైసెన్సులు చూసి యూనిఫారంలపై ఆరా తీశారు. భద్రత ప్రమాణాలు పాటించకుండా వాహనాలను నడపకూడదని చెప్పారు. అత్యవసర ద్వారాలు, ప్రథమ చికిత్స చేసే మెడికల్ కిట్టు, అగ్నిమాపక పరికరాలు ఉన్నాయో లేదో తెలుసుకున్నారు. విద్యార్థులను ఎక్కించడానికి దింపడానికి అటెండర్లు నియమిం చాలన్నారు. లేకపోతే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.విద్యార్థుల భద్రత కోసం తరచూ తనిఖీలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. తనిఖీలు చేసిన వారిలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మోహన్ కుమార్, ఆంజనేయ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో చెంచులక్ష్మి కాలనీ



తొట్టంబేడు మార్చి 18 ప్రభాతవార్త: తొట్టంబేడు మండలం చెంచులక్ష్మి కాలనీలో సమస్యల అధికంగా ఉన్నాయి. ఇక్కడ సుమారు 60 నుంచి 100 కుటుంబాలు ఉన్నాయి. ఇక్కడ కాలువలు లేక ఇంటి ముందరే మురుగునీరు ప్రవహిస్తోంది. దీంతో అనేక వ్యాధులు సంభవిస్తున్నాయని ఇక్కడున్న నివా సస్థులు వాపోతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు మించిన ఫలితం శూన్యమని వాపోతున్నారు. ఈ కాలనీలో కనీస సౌకర్యాలు తాగడానికి మంచి నీరు,వీధిలైట్లు కూడా వెలగడం లేదని అక్కడి వాసులు వాపోతున్నారు. రాత్రి సమయంలో విష సర్పాల సంచారం ఎక్కువగా ఉండటంవల్ల ఇక్కడి వాసులు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. దీనిపై అధికారులు స్పందించాలని కోరుతున్నారు.